ఆంధ్ర సచిత్ర వారపత్రిక
చదువుచున్నారా ?
కుటుంబంలో ప్రతి ఒక్కరు
చదువదగిన కథలు,
విశేషాలు ఎన్నో ఉన్నాయి !!
విడువకుండా ప్రతివారము చదవండి.

Regd. No. M. 1118

సంపుటం 49 సంచిక 79

ఆంధ్రపత్రిక

FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO

బుధవారం 20-6-1962 ★★★ THE ANDHRA PATRIKA - MADRAS 6 పుటలు 7 నయాపైసలు

కవిరాజ్ ఎన్. ఎన్. సేన్‌వారి
బసంత కుసుమాకరరస
మూత్రవ్యాధులను, వార్ధక్య సంబంధమైన వ్యాధులను నశింపజేయును.
కవిరాజ్ ఎన్. ఎన్. సేన్ & కంపెనీ,
ప్రైవేట్ లిమిటెడ్.
18/1 & 19, లోయర్ చిత్పూర్ రోడ్,
కలకత్తా-1.

ముఖాముఖీ చర్చలద్వారానే కశ్మీర్ సమస్యకు పరిష్కారం సాధ్యం

భద్రతామండలిలో ఘనా, అరబ్ రిపబ్లిక్, రుమేనియా, ఐర్లెండ్ దేశాల ప్రతినిధుల స్పష్టీకరణ

వెనుకటి తీర్మానంనాటికి, ఇప్పటికి పరిస్థితిలో మార్పువచ్చిందన్న భారత వాదం గుర్తింపు

కాశ్మీర్ విలీనం న్యాయసమ్మతం, దానికిక తిరుగు లేదని రుమేనియా; మండలి చర్చ వృథా అని రష్యా వ్యాఖ్య

ఐక్యరాజ్యసమితి జూన్ 19:

ప్రత్యక్ష సంప్రతింపుల ద్వారా మాత్రమే కాశ్మీర్ సమస్య పరిష్కారం కాగలదని నేటి భద్రతామండలి సమావేశంలో ఘనా, సంయుక్త అరబ్ రిపబ్లిక్, ఐర్లెండ్, రుమేనియాలు అభిప్రాయపడ్డాయి.

కాశ్మీర్ పై భద్రతామండలి తీర్మానం జరిగిన నాటినుండీ ఆసియాలోనూ భారతోపఖండంలోనూ పరిస్థితులు మారిపోయాయని, ఈ పరిణత పరిస్థితుల సత్యం చేయటానికి వీలులేదనీ భారత్ వెల్లడించిన అభిప్రాయాలను ఘనా ప్రతినిధి శ్రీ అలెక్స్ క్వాయినూన్ పాకే, సంయుక్త అరబ్ రిపబ్లిక్ ప్రతినిధి మహమూద్ రియాద్, రుమేనియా ప్రతినిధి ప్రొఫెసర్ మిహయిల్ హసేగనూ, ఐర్లెండు ప్రతినిధి శ్రీ ఫ్రెడరిక్ బోలాండ్‌లు విభిన్న ప్రమాణాల్లో అంగీకరించారు.

శ్రీ బోలాండ్, శ్రీ కెశాలుభారత్ పాక్ సంప్రతింపులకు తృతీయ పక్షి (మధ్యవర్తి) సహాయావశ్యకతను విస్పష్టంగా కనిపించాగా, అయితే ఉభయదేశాలూ అంగీకరిస్తేనే కాని ఆ తృతీయపక్షాన్ని ప్రవేశపెట్టరాదని వారు అభిప్రాయ పడుతున్నారు.

నేటి చర్చలధోరణి మొత్తం మీద భారత్‌కు సుముఖంగానే ఉంది. ఇక అంతుచిక్కని విషయమేమిటంటే పాకిస్తాన్‌కు విజయ గర్వకారణంకాగల తీర్మానం అంటూ ఒకటి మండలి ముందుకు వస్తుందా రాదా అనేదే.

భద్రతామండలి నేటి సాయంత్రం గం॥ 7-31 కు (గ్రీన్విచ్ కాలమానం) సమావేశమైంది. రాత్రి 9-32 గం॥ వరకూ సమావేశం జరిగినపిదప రేపు రాత్రి 7 గం॥ వరకూ వాయిదాపడింది.

నేటి సమావేశంలో భారత ప్రతినిధి శ్రీ కృష్ణమేనన్, పాక్ ప్రతినిధి శ్రీ జఫ్రుల్లా ఖాన్ లు హాజరైనారు. ఈ రెండుదేశాలు ఓటింగు హక్కు లేని దేశాలుగా చర్చలకు హాజరౌతున్నాయి.

నేటిసాయంత్రపు సమావేశంలో చాల కొద్దిమంది సభ్యులు మాత్రమే ఇదమిద్ధమైన వైఖరిని ప్రదర్శించటానికి అంగీకారం చూపారు, ఈ సభ్యులపై అమెరికా ఎంతమేరకు ఒత్తిడితేకుండా రాగలదనే అంశంపైనే తీర్మానాన్ని తీసుకొనిరావటం ఆధారపడి ఉంటుంది.

కొన్ని సభ్యదేశాల నుండి ఆదేశాలందటానికి వీలుగా సమావేశాన్ని వాయిదావేయాలని అధ్యక్షుడు చెర్ (ఫ్రాన్సు) సూచించినప్పుడు రష్యా ప్రతినిధి మొరోజోవ్ నిశితంగా ఖండించారు. ఇందుకు కారణం శ్రీ మొరోజోవ్ అమెరికా ఎత్తును పసిగట్టటమేనని పరిశీలకులు భావిస్తున్నారు.

ఘనా ప్రతినిధి శ్రీ పాకే తమ ప్రసంగంలో ఉభయదేశాలకూ తమకూ గల స్నేహాన్నీ, ఉభయదేశాలకు తమ తమ వైఖరులేవ్యాయమైనవనిగల విశ్వాసాన్నీ ప్రస్తావించారు. ఈ సమస్యకు తాము దూరంగా ఉంటే బాగుండేదనీ, అయితే శాంతి పరిరక్షణకు సంబంధించిన బాధ్యతను భద్రతామండలి సభ్యులుగా తాము విస్మరించలేమనీ ఆయన అన్నారు.

కాశ్మీర్ సమస్య విషయంలో ఎవరి బాధ్యతి ఎంతవరకూ అని నిర్ణయించటానికి ప్రయత్నించటం ప్రయోజనరహితమనీ, గతిచరిత్ర వివరాలను త్రవ్వకోవటంకూడా వాంఛనీయం కాదనీ, ఈ విషయంలో ఇదివరకే కావలసినంత వివరణ జరిగిందనీ అన్నారు. దురాక్రమణాకోపణ ప్రత్యాకోపణలు జరుగటం, తుటాలు, శీఘ్రగమనం అవసరమా లేదా అనే వివిధ విషయాలపై తీవ్రంగా చర్చ జరిగిందని ఆయన అన్నారు.

వివాదం విషయంలో మండలి కొన్ని ప్రధాన సూత్రాలను రూపొందించిందనీ, వాటిని ఉభయదేశాలు అంగీకరించాయనీ చెబుతూ భావిస్తున్నామనీ, అందువల్ల వాటి లక్ష్యంచేయు కీలు లేదనీ ఆయన అన్నారు.

ఈ సూత్రాల ప్రాతిపదికపై పూర్వగతి సాధ్యమవుతే దేనికి ప్రాతిపదిక ఆవశ్యకత ఉందా అనే విషయాన్ని హానెగానూ తమ ప్రసంగంలో భారత్ సంపూర్తిగా బలపరచారు.

ప్రస్తుత చర్చను గత చర్చలతో పోల్చి చూస్తే పరిస్థితి ఏమీ మారలేదనీ, గతంలో చేసిన వాదనలనే తిరిగి అదే విధంగా చేయటం జరిగిందనీ, అందువల్ల భద్రతామండలి అత్యావశ్యకంగా పునఃపరిశీలన జరపవల్సిన అవాంతర పరిస్థితి ఏమీ కొత్తగా ఏర్పడలేదని స్పష్టమైపోయిందనీ అన్నారు.

మండలి నిర్ణయించాలనీ ఆవశ్యకత ఉంటే కొత్త ప్రాతిపదిక నిర్ణయించాలనీ అన్నారు.

శ్రీ పాక్ తమ ప్రసంగంలో 1948, 49 లలో మండలిచేసిన తీర్మానాలను అమలు జరుపటానికి డా॥ గ్రాహం చేసిన ప్రయత్నాలనూ, వాటి వైఫల్యాన్నీ ప్రస్తావించి, ఈ తీర్మానాల క్రింద ఉభయదేశాల శాంత్యతలనూ దృష్టిలో ఉంచుకొని, గత ప్రయత్నాలపై కొత్త ప్రయత్నాలు ప్రారంభించవచ్చేమో యోచించాలన్నారు. రెండు తీర్మానాలలోనూ స్వయం నిర్ణాయక హక్కు, నిష్పాక్షిక కరణలు ఉన్నాయనీ, వాటిని ఉభయులూ అంగీకరించారనీ ఆయన అన్నారు. భారత్ పాకిస్తాన్‌ల విషయంలో నియుక్తమైన సమితి సంఘం సమస్యను మొత్తంగా లక్షించాలి కాని ఏ ఒక్క భాగానికో మాత్రమే ప్రాధాన్యత ఇవ్వరాదన్నారు. తీర్మానాలు ఆమోదితమైన తరువాత సంభవించిన అన్ని పరిణామాలకు తగు విలువ యివ్వాలని ఆయన అన్నారు. ఈ రెండు తీర్మానాల ఎడల మండలికి గల బాధ్యతను విస్మరించరాదనీ, కొత్త పరిస్థితుల దృష్ట్యా సవరించబడిన మరో ప్రాతిపదికను కనుగొనవచ్చునని ఆయన అన్నారు.

గతిలో అంగీకారం కుదిరిన అంశాల దగ్గరనుండి తిరిగి ప్రారంభిస్తే ఫలప్రదం కాగలదని ఆయన అన్నారు.

అందువల్ల పరిణతి పరిస్థితులను పరిణతి చెందని పరిస్థితులనూ ఉభయపక్షాల సంప్రతింపులకూ వదలి వేయాలనీ అందువల్ల ఉభయులకూ ఆమోదయోగ్యమైన పరిష్కారం లభించవచ్చునని ఆశించవచ్చునని ఆయన అన్నారు.

ఈ క్లిష్ట సమస్యను వారుమాత్రమే పరిష్కరించ గలరు. భద్రతామండలి, స్నేహరాజ్యాల ప్రోత్సాహ ప్రోద్బలాలతో ఉభయదేశాల వారూ సమితి కేంద్ర కార్యాలయంలోనే ముఖాముఖి చర్చలకు పూనుకోవచ్చు"అని శ్రీ పాక్ అన్నారు.

భారత్‌కు రుమేనియామద్దతు

రుమేనియా ప్రతినిధి ప్రొఫెసర్ మిహయిల్ హసేగనూ తమ ప్రసంగంలో భారత్ నుపూర్తిగా బలపరచారు.

రాష్ట్రతృతీయ ప్రణాళిక

తగ్గింపుఉండదు, కాని కేటాయింపులమార్పు సంభవం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాదు, జూన్ 20: ఆంధ్రప్రదేశ్ ప్రణాళికలమంత్రి డాక్టరు యం. చెన్నారెడ్డి నేడు శాసనసభలో తృతీయ ప్రణాళిక కేటాయింపు రు 305 కోట్లలో తగ్గింపు ఏమీవుండదని హామీ ఇచ్చారు.

అయితే, ప్రాధాన్యక్రమంలో మార్పులకు అనుగుణముగా కేటాయింపుల పునఃపంపిణీ సంభవమని ఆయన అన్నారు.

మనవాళ్ళు - వాళ్ళు

"మీ ఆఫీసర్ని దులిపి వదిలిపెట్టాలుట ఆఁ-వీపంటున్నాడు-"

"మునుపటి మనిషి కాదనుకో-మారిపోయాడు."

"నువ్వూ?"

"నేనూ మునపటి కంపెనీలో లేను-మారిపోయాను."

భారత్‌కు 1.7 కోట్ల మార్కుల జర్మనీ ఋణ సహాయం

పశ్చిమ జర్మనీ విదేశాంగమంత్రి వెల్లడి

బాన్, జూన్ 18: భారత తృతీయ ప్రణాళికలోని ద్వితీయ సంవత్సరానికి గాను తాను సహాయంచేయ సంగీకరించిన మొత్తాలనుండి ముందుగా 10 కోట్ల మార్కుల ఋణం యివ్వటానికి పశ్చిమజర్మనీ అంగీకరించింది.

ఈ విషయాన్ని పశ్చిమజర్మనీ విదేశాంగశాఖ అధికారి ఒకరు నేడిక్కడ వెల్లడించారు.

ఈ ఋణం భారత్-జర్మన్ సంయుక్త ప్రాజెక్టులకు సంబంధించినదని ఆయన అన్నారు. ఈ ఋణంఇప్పుడంపేదెంకా సంతకాలు జరగవలసి ఉంటేనేకూడ ఆయన అన్నారు.

భారత్ ప్రస్తుతం ఎదుర్కొంటున్న మారకద్రవ్య సంక్లిష్టత తొలగించటానికిగాను బ్రిటన్ జర్మనీలు సమష్టి ఋణాలు అందచేస్తున్నవని పి. టి. ఐ. ప్రకటించిన వార్తపై వ్యాఖ్యానిస్తూ జర్మన్ విదేశాంగశాఖ ప్రతినిధి పై విషయాన్ని వెల్లడించారు.



అణ్వస్త్ర పరీక్షా నిషేధం:

ఇప్పటిలో ఒప్పందం సాధ్యంకాదు: డీన్ వెల్లడి

రష్యాత్వరలోనే తిరిగి పరీక్షలు జరుపగలదని వ్యాఖ్య; సోవియట్ వాతావరణంపై అమెరికా పరిశోధన

వాషింగ్టన్, జూన్ 20:

ఈ సంవత్సరం ద్వితీయార్థంలో సోవియెట్ రష్యా అణ్వాయుధ పాటవ పరీక్షలను పరంపరగా జరుపగలదని తాను భావిస్తున్నట్లు జెనీవా నిరాయుధీకరణ మహాసభలో అమెరికా ప్రతినిధివర్గం నాయకుడు శ్రీ ఆర్థర్ డీన్ నిన్న నిక్కడ విలేఖరుల గోష్ఠిలో పేర్కొన్నారు. ఈలోగా అణ్వస్త్రపరీక్షా నిషేధంపై ఒడంబడిక జరిగే అవకాశాలు చాలా తక్కువనే అభిప్రాయాన్ని ఆయన ప్రకటించారు.

శ్రీ డీన్ అమెరికా అధ్యక్షుడు శ్రీ కెనెడీ నిన్న కలుసుకొన్నారు.

జెనీవా సంప్రతింపులలో అభివృద్ధి నిజంగా సాధించబడినట్లు తాను విశ్వసిస్తున్నానని శ్రీ కెనెడీకి చెప్పినట్లు విదేశాంగమంత్రి వెల్లడించారు.

అమెరికాచే మరొక అణ్వస్త్రం ప్రేల్పు

వాషింగ్టన్, జూన్ 20: పసిఫిక్‌లో క్రిస్టమస్ దీవి వద్ద అమెరికన్ పరిశోధకులు నిన్న మరొక అణ్వాయుధాన్ని పాటవ పరీక్షార్థం ప్రేల్చారు. దానితోకి పాథారణమైనది.

అమెరికా ఈ పరీక్షా పరంపరలో ప్రయోగించిన అస్త్రాలలో యిది 21 వది.

రష్యా వాతావరణ పరిస్థితి

అమెరికా కృత్రిమ ఉపగ్రహం భోగట్టా

కేప్‌కెనావెరాల్, జూన్ 20: గ్రీన్ విచ్ కాలమానం ప్రకారం నిన్న సాయంకాలం 5-49 కు యిక్కడనుంచి ప్రయోగించిన టిరోస్ ఐదు వాతావరణ పరిశోధక కృత్రిమ ఉపగ్రహం కక్ష్యలోనికి ప్రవేశించి ముప్పైమైళ్ళదూరం ఏదేశపు కృత్రిమఉపగ్రహం పంపినంతటి సమాచారాన్ని ప్రసారం చేస్తున్నదని, అదిపంపే సంకేతాలతో చిత్రపటాలు తయారౌతున్నవని అధికార ప్రకటన వెలువడింది.

ప్రయోగం జరిగిన రెండుగంటలకే వెలువడిన ఈ ప్రకటనలో ఇంగ్లండు ఉత్తర విభాగం, రష్యాలోని పెక్కు ప్రాంతాలు ఉత్తర కెనడాలలోని వాతావరణం గురించి సమాచారం తెల్పిన మొట్టమొదటి కృత్రిమ ఉపగ్రహం యిదేనని వెల్లడించబడింది.

రోదసీ వినియోగ సూత్రావళి

జెనీవా, జూన్ 20: రోదసీ వినియోగ పరిశోధనలకు అంతర్జాతీయ న్యాయశాస్త్రం రూపొందించేందుకు అనుసరించదగు ప్రాథమిక సూత్రావళిపై సమాధానం పొందగలేదని ఐక్యరాజ్యసమితికి చెందిన రోదసీ పరిశోధన సంఘం న్యాయశాస్త్ర వ్యవహారాల ఉప సంఘం నిన్న వెల్లడించింది.

నిన్న మధ్యాహ్నం ఉప సంఘ సమావేశం జరిగింది. తమ చర్చ పరిశీలన సమితి సంఘానికి నివేదించేందుకు నిర్ణయించింది.

మదెస్-వాల్తేరు ఎక్స్‌ప్రెస్

న్యూఢిల్లీ, జూన్ 19: మద్రాస్-వాల్తేరులమధ్య ఒక ఎక్స్‌ప్రెస్ రైలు బండిని త్వరలోనే వేయబోతున్నట్లు రైల్వేమంత్రి సర్దార్ స్వరణ్ సింగ్ నేడు వెల్లడించారు.

దక్షిణరైల్వే వ్యవహారాలను పరిశీలించే పార్లమెంటు ఇష్టాగోష్ఠి సంప్రతింపుల సంఘం సమావేశం నేడు జరిగింది. ఆ రైల్వే జనరల్ మేనేజరు శ్రీ హెచ్. డి. సింగ్ క్రిందటి సమావేశంలో చేయబడిన సూచనలపై ఏయే చర్యలు తీసుకొన్నదీ వివరించారు. శ్రీ స్వరణ్ సింగ్ ఈ కొత్త రైలుబండిని వేయటం గురించి తెలియజేశారు.

జనాభానుబట్టి భారతదేశాన్ని మళ్లీ విభజించాలట

రావల్పిండి, జూన్ 19: భారత్ లోని ముస్లింలను అన్యాయంగా చూడటం, వారిని పాకిస్తాన్‌కు తరిమివేయటం నిరంతరంగా పరిణమించే పక్షంలో జనాభా ప్రాతిపదికపై యావత్తు ఉపఖండాన్ని పునర్విభజించాల్సి ఉంటుందని పాక్ విదేశాంగ మంత్రి శ్రీ మహమ్మదాలీ నేడు పాకిస్తాన్ జాతీయ శాసనసభలో హెచ్చరించారు.

ఈయనతోపాటు నేడు ప్రసంగించిన ఇతర సభ్యులుకూడ భారత్ లో ముస్లింలకు వ్యతిరేకంగా క్రమబద్ధమైన ఉద్యమం సాగుతున్నదని ఆరోపించారు.

త్రిపురమండి ముస్లిం కౌంటీకులు కొమిల్లా జిల్లాకు వలసవస్తున్నందువల్ల ఏర్పడిన పరిస్థితిని పరిశీలించటానికి గాను ఒక సభ్యుడు ప్రవేశపెట్టిన విరామ తీర్మానంపై మాట్లాడుతూ ఒక మంత్రి వాస్తవానికి సంబంధించిన వివరాలు వెంటనే లభించవంగువ చర్చ రెండురోజుల తరువాత జరుగాలని సూచించగా పరిశ్రమలమంత్రి భుట్టో సమస్య ప్రాముఖ్యతను బట్టి చర్చ వెంటనే జరుగాలని అన్నారు.

అల్పసంఖ్యాక వర్గాలను, ముఖ్యంగా ముస్లిములను భారత్ లో అన్యాయంగా చూస్తున్నారనీ, ఈ విషయంలో నెహ్రూ - లియాఖత్ ఒప్పందాన్ని భారత్ మన్నించటంలేదనీ, తనుదేశం మాత్రం అల్పసంఖ్యాక వర్గాలను రక్షణ మాడగలదనీ, తమ రక్తంలో రక్తం పంచుకున్న భారతి ముస్లింలరక్షణకు ఏమి చేయటానికి అయినా వెనుకాడనీ ప్రేమహమ్మదాలీ అన్నారు.

శ్రీ భుట్టో పాకిస్తాన్ ముస్లింలపై భారతి ప్రభుత్వ వివక్షతను వివరించారు. భారత్ లో ముస్లింలపై నానా గుర్కార్లు జరుగుతున్నాయనీ, ముస్లిం జాతి నాశనానికే జన హత్యా కార్యక్రమంలో ఇదొక భాగమని ఆయన అన్నారు.

జులైలో పార్లమెంటు

ఆంధ్ర సభ్యుల సమావేశం

రాష్ట్ర సమస్య పరిశీలనార్థం ఏర్పాటు: శాసనసభలో ముఖ్యమంత్రి వెల్లడి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాద్, జూన్ 20:

ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి నేడు శాసనసభలో ప్రశ్నోత్తరాల సమయంలో రాష్ట్రం ఎదుర్కొంటున్న వివిధసమస్యలను విశదము చేసే నిమిత్తము జులైలో పార్లమెంటులోని ఆంధ్ర ప్రతినిధులను సమావేశపరచదలచినట్లు ప్రకటించారు.

శ్రీ వాగిగెడ్డి అనుబంధ ప్రశ్నకు సమాధానముగా ఈ సమావేశము హైదరాబాద్‌లో జరుగుతుందని ముఖ్యమంత్రి చెప్పారు. ఆంధ్రప్రదేశ్ సమస్యలను అధ్యయనంచేసుకొని అవసరము వచ్చినప్పుడు ఆ విషయాన్ని పార్లమెంటులో ప్రస్తావించుటకు వీలు కల్పించే నిమిత్తము ఈ సమావేశము ఏర్పాటుచేయబడిందన్నారు.

ప్రారంభములో శ్రీ పి. రాజగోపాల నాయుడు (స్వతంత్ర) ప్రశ్నకు సమాధానమిస్తూ ప్రస్తుతము ఢిల్లీలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము తరఫున ఒక ఏజంటు వున్నారని ముఖ్యమంత్రి తెలియజేశారు. శ్రీ మాదప్ప ఏజంటుగావుంటున్నారని, వారు ఆపదవిలో 1968 జూన్ 30 వరకు వుంటారని చెప్పారు.

ఢిల్లీలోని ఏజంటు నిర్వహించవలసిన విధులలో ప్రధానమైనవి ఏమన:

(1) కేంద్రప్రభుత్వముతో సన్నిహితసంబంధము కలిగివుంటూ ప్రణాళికాపథకాలనురించి అక్కడ జరుగుతున్న విశేషాలను రాష్ట్రప్రభుత్వానికి తెలియజేస్తూవుంటారు.

(2) పుత్తరాలద్వారా చిక్కులు, అవస్యము జరిగే వ్యవహారాలలో ఈ ప్రభుత్వము ప్రారంభించిన కార్యక్రమాలనుగూర్చి అక్కడ కృషిచేస్తారు.

(3) ఢిల్లీలో జరిగే సమావేశాలు, సభలలో రాష్ట్రప్రభుత్వ ఉద్యోగుల తరఫున పాలొంటూవుంటారు.

(4) రాష్ట్రంలో పారిశ్రామిక, ఆర్థిక అభివృద్ధికి ఉపయోగించే పాంకేతికజ్ఞాలు, అంతర్జాతీయ సంస్థల ప్రతినిధులు, విదేశీయుల రాకపోకలనురించి రాష్ట్రప్రభుత్వానికి తెలియజేస్తూ వుంటారు.

(5) కేంద్రప్రభుత్వము, అఖిలభారతి సంస్థల కార్యక్రమాలతో రాష్ట్రశ్రేయస్సును గమనిస్తూ వుంటారు.

(6) ప్రత్యేకముగా నప్పగించే తదితర వ్యవహారాలలో రాష్ట్ర ప్రభుత్వము తరఫున పనిచేస్తారు.

దుక్కఇనుముకర్మాగారం దరఖాస్తులు

కొత్తగూడెములో దుక్క ఇనుము కర్మాగారమును ఏర్పాటుచేస్తామంటూ దాదాపు అరడజన్ దరఖాస్తులు వచ్చినట్లు ముఖ్యమంత్రి శ్రీ విశ్వేశ్వరరావుకు చెప్పారు. ఈ దరఖాస్తులు కేంద్రప్రభుత్వము వారి పరిశీలనలో వున్నాయి.

ఆంధ్రా సీమెంటు కంపెనీ వారికి లైసెన్సు మంజూరుచేయవలసిందిగా కేంద్రానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారు సిఫార్సు చేసినట్లు ఆయన చెప్పారు.

రు 3 కోట్ల 20 లక్షల ఖర్చుతో సంవత్సరానికి లక్షటన్నుల వుత్పాదన శక్తి గల కర్మాగారమును స్థాపించదానికి ఆంధ్రా సీమెంటు కంపెనీవారు పంపించారనీ, లైసెన్సు మంజూరుచేయవలసింది భారత్ ప్రభుత్వము వారని అన్నారు.

ఆలయాలు మఠాలపై మరింత అదుపు

న్యూఢిల్లీ, జూన్ 19: జీవకైశేయస్వీకారంకు మతసంస్థలపై మరింత అదుపు వుండాలని హిందూదేవాదాయ ధర్మాదాయాల కమీషన్‌వారి సిఫార్సులలో సూచించబడినదని న్యాయశాఖ మంత్రి శ్రీ ఎ. కె. సేన్ నేడు రాజ్యసభలో చెప్పారు.

శ్రీ రామ్‌సహాయ్ సమాధానమిస్తూ పై సంఘం మే 31 న ప్రభుత్వానికి నివేదికను సమర్పించినదని, సంఘం సిఫార్సులతోబాటు నివేదిక త్వరలో పార్లమెంటు ముందుంచబడుతుందని శ్రీ సేన్ చెప్పారు.



డాక్టర్ వృత్తి చేయండి!

విశాఖపట్నంలో ఇంటిలో బోర్డు ట్యూషన్ ద్వారా హోమియోపతి చదివి, సర్టిఫికెట్టు రిజిస్టర్ కాలేజద్వారా డిప్లొమా పొందండి.

ప్రిన్సిపాల్ ఈ. చిరం. పంతలేవ్రాయండి.
INDIAN HOMOEOPATHIC COLLEGE (APM), JULLUNDUR CITY

ఎన్.ఎం.హెచ్.హెచ్. స్కూలు

వేగాయమ్మపేట, ద్రాక్షారామం.

సైన్సు బి. ఇడి, లెఖలు బి.ఇడి. తెలుగుపండిట్ గ్రేడు I, బి.ఇ.టి. హయ్యర్ గ్రేడు ఉపాధ్యాయులు కావలెను. విశదములకు కరస్పాండెంటు ఎన్ ఎం హెచ్.హెచ్. స్కూలు, వేగాయమ్మపేట, ద్రాక్షారామ ఎస్, ఒ. తూర్పు గోదావరిజిల్లా వారికి తేదీ 30-6-62 లోగా వ్రాయండి. కాకినాడ డి.ఇ.ఒ. కాకినాడ, మరియు ఎంప్లాయిమెంటు ఆఫీసరు కాకినాడవారికిని పంపవలెను.

వి. లక్ష్మీనారాయణ, కరస్పాండెంటు.

ఫిలింస్ డివిజన్

వార్తాచలనచిత్ర ప్రదర్శనములు

పిల్లల క్రీడాస్థలము, మౌంట్ రోడ్.
1962 జూన్ 18 నుండి 21 వరకు రోజూ సాయంత్రం 6 గంటలకు

ప్రోగ్రాము

* బిలో ఫ్లోరీ, * ఫ్రం కెరీర్ గ్లాన్స్ ఆఫ్ కేండీ, * ఫ్లోరీ ఆఫ్ కాశ్మీర్ * ఉదయభూగర్భ (తొలుపటి రంగు) మరియు యితరవార్తా చిత్రములు.

ప్రవేశ రుసుం: రు. 0-25.

EDUCATIONAL

"స్త్రీలకు వృత్తివిద్యలలో శిక్షణ: కుట్టు, ఎంబ్రాయిడరీ, నేత, కెండింగ్, వస్త్రములపైన అద్దికము, కైపు, పార్టీ హాండ్. 16 సం॥ నిండి, కాల్పుడిఫారము చదివి, మద్రాసు రాష్ట్రమునకు చెందిన బాలికలు జూలై 5 తేదీలోగా దరఖాస్తు పెట్టుకొనవలెను. దరఖాస్తు ఫారముకు:— శ్రీమతి ఎ.సి. కృష్ణారావు, ప్రిన్సిపాల్, 66, బజాలుల్లా రోడ్డు, మద్రాసు-17.

వేలము అమ్మకము

తూర్పుగోదావరి జిల్లా, పిఠాపురం తాలూకా ఆర్రంపూడి అన్నవరం గ్రామములో రత్నగిరిపై వేంచేసియున్న శ్రీ శ్రీ శ్రీ వీరవేంకట సత్యనారాయణస్వామి వారి దేవస్థానం ఆఫీసులో 30-6-62 తేదీ పొయ్యంకాలము 4 గంటలకు పదరు దేవస్థానములో వచ్చిన పుట్టుగొప్పలు పాడివు జడలు సుమారు 16 మణుగులున్నూ, చిక్కు తలవెంట్రుకలు సుమారు 140 మణుగులున్నూ, పబ్లిక్ వేలము చేయబడును. పదరు వేలములో పాట పాడదలిచినవారు పాటమర్యాదలు బయ్యారా వివరములు దేవస్థానం ఆఫీసునుంచి పొందవచ్చును.

ఆర్. సి. వెంకట్రావు, బి. ఎస్సి. దేవస్థానం మేనేజరు.
ది 14-6-62॥ రత్నగిరి, అన్నవరం.

ఉపాధ్యాయుల పిల్లలకు స్కాలర్ షిప్పులు

దక్షిణంలోని ప్రైమరీ, సెకండరీ పాఠశాలల ఉపాధ్యాయులు (అంగవైకల్యం గల వారి విద్యాసంస్థలతోడా) చేసిన సేవలకు గుర్తింపుగా యోగ్యతగలవారిపిల్లల విద్యకు సహాయం చేయడానికి భారత ప్రభుత్వం 1961-62 లో నిశ్చయించింది. దానినిబట్టి ఉపాధ్యాయుల పిల్లలకు యోగ్యతనుబట్టి స్కాలర్ షిప్‌లను ఇచ్చే పథకాన్ని భారత ప్రభుత్వం తృతీయ పంచవర్ష ప్రణాళికా పథకంలో చేర్చింది. 1961-62 లో మొదటి జట్టుకు 500 స్కాలర్ షిప్‌లను ఇవ్వడం జరిగింది.

ఈ పథకం 1962-63 సంవత్సరం కూడా కొనసాగుతుంది. ఈ పథకం క్రింద ఈ సంవత్సరంకూడా భారత దేశం మొత్తంమీద 500 స్కాలర్ షిప్‌లను ఇస్తారు. ఈ స్కాలర్ షిప్పులను 1962 వ సంవత్సరం మార్చి-ఏప్రిల్ నెలలలో జరిగిన స్కూలు లీవింగ్ పరీక్ష (హైస్కూల్ / సెకండరీ స్కూల్ / మెట్రిక్యులేషన్ / హయ్యర్ సెకండరీ) ప్రాతిపదికపై ఇస్తారు. 1962 మార్చి-ఏప్రిల్ నెలలలో జరిగిన డిగ్రీ-యూనివర్శిటీ పరీక్షలలో ఉత్తీర్ణులైనవారుకూడా ఇందుకు అర్హులవుతారు.

2. పైన ఒకటవ పేరాలో తెలిపిన పరీక్షలలో నెగ్గిన ప్రైమరీ, సెకండరీ పాఠశాలల ఉపాధ్యాయుల పిల్లలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి తృతీయప్రణాళికలో ప్రతియేటా 42 స్కాలర్ షిప్పులను కేటాయించారు.

3. ఈ సంవత్సరం జరిగిన మెట్రిక్ హైస్కూల్ హయ్యర్ సెకండరీ లేక దానికి సమానమైన ఫైనల్ స్కూలు లీవింగ్ పరీక్షలు (ప్రీయూనివర్శిటీ పరీక్షలలో ప్రథమశ్రేణిలో పాందిన (లేక పనుటున కనిపం నూటికి 60 మార్కులు వచ్చిన) ప్రైమరీ, సెకండరీ పాఠశాలలో బోధిస్తూ పనిచేస్తున్న ఉపాధ్యాయుల పిల్లలు, అంగవైకల్యంగల విద్యార్థులకు విద్య నేర్పే పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల పిల్లలు యీ స్కాలర్ షిప్పులకు దరఖాస్తుచేయడానికి అర్హులు—ఇదివరలో స్కూల్ లీవింగ్ పరీక్షలు లేక ప్రీ యూనివర్శిటీ పరీక్షలకు హాజరైనవారు ఇందుకు అర్హులుకారు

4. దరఖాస్తుచేసినవారిలో ఎక్కువ శాతం మార్కులు వచ్చినవారిని బట్టి మాత్రమే ఖచ్చితమైన యోగ్యతాక్రమ జాబితాపై ఈ స్కాలర్ షిప్పులను భారత ప్రభుత్వం ఇస్తుంది.

5. 1962-63 సంవత్సరానికి ఇచ్చే స్కాలర్ షిప్పులకు ఇప్పుడు దరఖాస్తులు కోరబడుతున్నవి. వీటి నియమనిబంధనలు, దరఖాస్తు ఫారాలను రాష్ట్రంలోని పాఠశాలల జిల్లా ఇన్‌స్పెక్టర్లు/డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ ఇన్‌స్ట్రక్షన్ కార్యాలయాలనుంచి పొందవచ్చు. పూర్తి చేసిన దరఖాస్తులను డి.పి.ఐ., ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, హైదరాబాదు-22 చిరునామాకు ఈ ప్రకటన పర్యవ్యాప్తి నెలుపబడిన నెలరోజుల లోపల పంపాలి.

6. ఇంటర్మీడియేట్ లేదా దానికి సమానమైన పరీక్షలలోగాని (ప్రీ-ప్రొఫెషనల్, ప్రీ-ఇంజనీరింగ్ వంటివి) లేక మొదటి డిగ్రీ పరీక్షలలో (బి.ఎ/బి.యస్.సి./బి.కాం/బి.యస్.సి. (అగ్రి) 1961-62 మార్చి ఏప్రిల్ నెలలలో ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులైన ప్రైమరీ సెకండరీ పాఠశాలల ఉపాధ్యాయుల పిల్లలవద్దనుంచికూడా దరఖాస్తులు కోరబడుచున్నవి. ఈ పరీక్షలలో ఉత్తీర్ణులైన ఉపాధ్యాయుల పిల్లలకు కొన్ని స్కాలర్ షిప్పులను 1962-63 సంవత్సరంలో ఇవ్వడానికి అవకాశమున్నది. ఈ పరీక్షలలో నెగ్గినవారికి స్కాలర్ షిప్పుల సంఖ్యను ఇంకా నిర్ణయించలేదు.

మూవరింటెండెంట్.

వ్యాపారము

కంబోలుధరలకు ఇనుము, ఉక్కు

మీకు కావలసిన బారుదూలములు, బార్లు, రాడ్లు, పిగ్ ఇనుము, ఆంగిల్సు, నేవల్సు, ఫ్లాట్ సెక్షన్సు, బార్బెడ్ వైరు, మరియు చేపలు పిన్నులకు వ్రాయండి.

ది ఇండియా కంపెనీ (ప్రై) లిమిటెడ్,
జిగియంటలీ బిల్డింగ్సు,
108, ఆర్మీనియన్ వీధి, మద్రాసు-1.

రంగరాయ మెడికల్ కాలేజి

కాకినాడ, మెడికల్-ఎడ్యుకేషన్ సొసైటీ (రిజిస్టర్డు) వారిచే ప్రతిపాదింపబడిన సంస్థ

(ఆంధ్ర యూనివర్శిటీకి అనుబంధము చేయబడినది)

ప్రవేశమునకై దరఖాస్తులు తీసికొనుకలము పొడిగించబడు నిమయినై. 1962-63 అకాడెమిక్ సంవత్సరమునందు కాకినాడ, రంగరాయ మెడికల్ కాలేజీలో ప్రారంభింపబడు ఆంధ్రా యూనివర్శిటీ 1 వ సం॥ ఇంటర్మీడియట్ ఎం.బి.బి.ఎస్ కోర్సునందు ప్రవేశించుటకు దరఖాస్తులు కోరబడు తేదీని 1962 జూలై 2 వ తేదీ సోమవారం సా॥ 4 వరకు పొడిగించబడినదని.

ప్రాస్పెక్టస్, దరఖాస్తుఫారము కావలసినవారు, మనియార్డరుద్వారా రు. 2/- (రెండు రూపాయలు) మాత్రం పంపుచు మరియు 0-35 న.పైసలు పోస్టేజి స్టాంపు అంటించబడిన స్వదస్తూరీగల పేద్దపైజాకవరు, పంపవలెను.

ఎం. వి. కృష్ణారావు,
డైరెక్టరు,
ది మెడికల్ ఎడ్యుకేషన్ సొసైటీ(రిజి)
రంగరాయ మెడికల్ కాలేజ, కాకినాడ

అప్‌స్టార్టు పెండరు నోటీసు

1372 ఫసలీలో అనగా 1-7-62 మొదలు 30-6-63వరకు, ఒక సంవత్సరమునకు తిరుమల-తిరుపతి దేవస్థానములకు సంబంధించిన దేవస్థానములు ఇతర సంస్థలు వీటికు కావలసిన యీ క్రింద వివరించిన వస్తువులు వగైరాలు సప్లయి చేయుటకు కాంట్రాక్టు చేయగోరు వారు 29-6-62 తేదీ పొయ్యంత్రం 4 గంటలలోగా తిరుమల-తిరుపతి దేవస్థానములు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ వారి ఆఫీసులో వీటిపై వేసిన టెండర్లు చేరునట్లు పంపుకోవలయును. పై టెండర్లను ఆ తేదీ పొయ్యంకాలము 4-30 గంటలకు లోగా, శ్రీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ వారివల్లగానీ, వారివల్ల అధికారము పొందిన ఏ యితర ఆఫీసర్ వల్లగానీ, తెరువబడును. ఆ సమయములో టెండర్ దార్లుకూడా హాజరుకావచ్చును.

తిరుమలలోను, తిరుపతిలోను, గోశాలయందును, పశువులు, ఏనుగులు, కుర్రములు వీటికు కావలసిన మేత అవగా (1) పచ్చికసువు (2) జొన్న చొప్ప (3) రాగి చొప్ప (4) తుంగ, జంబు (5) మర్రి, రాగి ఆకుదినుసులు (6) అవిశాకు వగైరా వస్తువులు సప్లయి చేయుటకున్ను, ఉత్సవములలో తిరిచీలు, వాహనములు మోయుటకున్ను కావలసిన మజూరీలను సప్లయి చేయుటకున్ను, టెంటరు కండిషన్లు, ఫారములు యితర వివరములు తెలుసుకొన గోరువారు దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు వారి ఆఫీసులో ఆఫీసు పనిచేయు కాలములో విచారించి తెలిసికొనవచ్చును.

తిరుపతి 18-6-62. } (సం) సి. అన్నారావు, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్.

విశాఖపట్నం పోర్టు

టెండరు నోటీసు

1962 సవంబరు 14 వ తేదీ నుండి ఒక యేడాది కాలము "విశాఖపట్నం పోర్టునందు మరామత్తులు చేయుట, మెయింటెనెన్సు పనులు-కొత్తగాచేయవలసిన చిన్న పనులలోగాక చేయుటకుగా అనుభవము గల కంట్రాక్టర్లనుండి నిర్ణీత ఫారములమీద సీలు వేయబడిన టెండర్లు చీఫ్ ఇంజనీరు, విశాఖపట్నంపోర్టు వారి చేత 1962 జూలై 18 బుధవారం మ॥12 గంటల వరకు తీసికొనబడును. అచట హాజరగు టెండరుదార్ల ఎదట అదేరోజు మ॥ 2-00 గంటలకు టెండరు కమిటీవారిచేత టెండర్లు తెరువబడును.

టెండరు ఫారములు మరియు స్పెసిఫికేషనులు పెట్టుకు రు 2/-(రెండు రూపాయలు మాత్రము) చీఫ్ అకౌంటెంటు(పోర్టు) వారికి చెల్లించి, పదరు రసీదును ఆఫీసు పని చేయు ఏ దినములలోనైనను చీఫ్ ఇంజనీరు, విశాఖపట్నం పోర్టు వారికి దరఖాస్తుఫారముతోపాటు పంపి టెండరు ఫారములు మొదలగునవి పొందవచ్చును.

టెండరు ఫారములను పోస్టుద్వారా పొందగోరువారు రూ 2/- (రెండు రూపాయలు మాత్రము) అదనముగా చేకింగ్ & పోస్టేజిఛార్జీలకై పంపవలెను. ఎస్టిమేటు సొమ్ము రు.1,99,000/-

చీఫ్ ఇంజనీరు.

శ్రీ అగస్త్యేశ్వరస్వామి వారి దేవస్థానము

ప్రొద్దుటూరు

ఇండ స్థలముల యాలం ప్రకటన

శ్రీ స్వామివారి శాలకు ప్రొద్దుటూరు గాంధీరోడ్డు దగ్గరవున్న సుమారు యా 2-78 ట్లు మెట్టభూమిని ప్రభుత్వ అనుమతితో అనుకూలమైన యిండ్ల స్థలములుగా విభజించి, బహిరంగ వేలంలో విక్రయించబడును.

పదరు యాలంలో పాల్గొనదలచినవారు ఒక్కొక్క ప్లాటుకు రు. 200 లు కంటున ప్రథమ ధరావతు చెల్లించవలయును.

యాలం షరతులు, ప్లాటు వివరములు వగైరాలు పదరు దేవస్థానం ఆఫీసులో తెలుపబడును.

తే 16-6-1962 ది ప్రొద్దుటూరు } (సం) సి. చంద్రహాస్ దేవస్థానముల కార్యనిర్వహణాధికారి.

అంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ కౌన్సిల్ రాఫిల్

ముగింపు తేదీ

రాఫిల్ టిక్కెట్ల అమ్మకం ఆఖరు తేదీ ... 1-11-1962

కొంటరీ ఫాయిల్ టిక్కెట్ల సొమ్ము అందుకొనుటకు ఆఖరు తేదీ ... 1-12-1962

* డ్రా తేది ... 31-12-62 *

పై తేదీలు ఖరారైనవి: టిక్కెట్లకు, వివరములకు:

The District Raffle Committee (or) Andhra Pradesh Sports Council,
The District Collectors Offices (All Over Andhra Pradesh) | (Raffle Committee) Fateh Maidan Pavilion, Hyderabad

ఓవర్సీస్ కోర్సు, ఏలూరు.

(స్థాపితము: 1954)

ఎస్.ఎస్.ఎల్.సి., హెచ్.ఎస్.సి., మెట్రిక్ తప్పినా, ప్యాసైనా, యీ కోర్సు మా కాలేజీలో చదివి ప్యాసై మైనర్ ఇరిగేషన్, ముసిపిపాల్టీ, జిల్లాపరిషత్, రైల్వే, భిలాయి వాగార్నునపిగర్ మొదలగు ప్రాజెక్టులలో నెల 1 కి రూ. 100 లు మంది రూ. 230 వరకు జీతం పొందుచున్నారు. ఉద్యోగాలు పొందుటకు కాలేజీ పూర్తిగా సహాయపడును. ఈ కాలేజీలో నూటికి 65 మంది స్థానవుతున్నారు. లాడ్జింగు ఉచితము. కోర్సు 10 మాసములు. అప్లికేషన్ ఫారమునకు 50 న.పై పంపవలెను.

కాలేజీ ప్రారంభం: 1-7-62 ప్రిన్సిపాల్: పాలిటెక్నికల్ కాలేజీ.

ఇంక్ అనకండి...

క్వింక్

అని అడగండి!

చెలపార్క్ కంపెనీ లిమిటెడ్

లాభదాయకమైన లఘుపరిశ్రమ ప్రారంభించండి

"అధునాతన కుటీర పరిశ్రమలు" (తెలుగు) పుస్తకంలో లాభదాయకమైన వివిధ పరిశ్రమలు పున్నాయి. ఈ పరిశ్రమలలో పున్నవారు చక్కటిలాభాలను ఆర్జిస్తున్నారు. ప్రతి పరిశ్రమనుగూర్చి సంక్షిప్తమైన వివరాలు, ముడిపదార్థాలు లభించే చోట్లు, ముడిపదార్థాల కొనుగోలుకు, తయారయిన పదార్థాల అమ్మకానికు ప్రభుత్వం యిచ్చే సహాయం-యిందులో పున్నాయి. లఘుపరిశ్రమలు ప్రారంభించ దలచుకున్న వ్యక్తుల సమస్యలకు తగిన పరిష్కారమార్గాలు యిందులో పున్నాయి. పుటలు 878, సుమారు 800 బొమ్మలు, ధర రూ. 13 తపాలు రుసుము రూ. 1-50. Phone: 229835.

Cottage Industry,
(N-29), P. B. 1262, Jamuna Road, Delhi-6.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

టెండర్ నోటీస్

సీలుచేయబడిన టెండర్లు రిజిస్టరు అయిన కంట్రాక్టర్లుగాని లేక పెద్ద కంపెనీలనుండి కిందన సూచించిన పనులకొరకు తీసుకొనబడును.

క్ర. సం.	పని పేరు	కంట్రాక్టు సొమ్ము	కంట్రాక్టు పద్ధతి	ధరావతు డబ్బు	టెండరు ఫారముల ఖరీదు డబ్బు	పని పూర్తి చేయు కాలము
		రు.		రు.	రు. న॥ పై॥	
1.	ఆదిలాబాద్ జిల్లా కాగజ్‌నగర్ లో ఉద్యోగుల స్టేట్ లైఫ్ ఇన్సూరెన్సు (జీవితబీమా పథకము) సంబంధించిన 4 డాక్టర్ క్లినిక్‌లయం (డిస్పెన్సరీ) మరియు స్టాఫ్ (నివ్వంది) నివాస గృహములు నిర్మించుట	3,38,635	లంపిసంగా	8,466	18-36	12 నెలలు
2.	ఆదిలాబాద్ జిల్లా కాగజ్‌నగర్ లో ఉద్యోగుల స్టేట్ లైఫ్ ఇన్సూరెన్సు (జీవితబీమా పథకము) సంబంధించిన 30 పడకల వసతిగల ఆసుపత్రి(హాస్పిటల్ మరియు స్టాఫ్ (నివ్వంది) వసతి గృహములు నిర్మించుట	3,52,866	లంపిసంగా	8,822	19-38	12 నెలలు

1. టెండర్లు ది 30-6-62 మధ్యాహ్నము గం॥ 3 వరకు తీసుకోబడి అదే దినము 3-30 గం॥ తెరువబడును.

2. టెండర్ల దస్తావేజు ఫారము వగైరాలు ది॥ 25-6-62 నుండి 29-6-62 వరకు ఆఫీసు పనిచేయు కాలములో (సెలవు దినముల మినహా) పొందవచ్చును. ఇట్టి డబ్బు బ్యాంక్ లేక ట్రెజరి చలానాద్వారా చెల్లించవలెను. ఎట్టి పరిస్థితులలోనైన వాపసు యివ్వబడదు.

3. ఇన్‌కంటాక్సు, సేల్సు టాక్సు సర్టిఫికెట్లు పొందిన కంట్రాక్టర్లు మరియు కంపెనీలే టెండరు దాఖలు చేయవచ్చును.

4. యం. డి. యస్. యస్. నమోదుచేసి పని పూర్తి చేయవలయును.

5. టెండరు దాఖలుచేయు ఫారములు తాము పూర్తి చేసిన పనుల లిస్టు దాఖలు చేయవలయును.

వరంగల్ సర్కిల్, కొత్తగూడెం. } సి. కృష్ణారెడ్డి, మూవరింటెండింగ్ ఇంజనీయర్, పి.డబ్ల్యు.డి.

తెలంగాణ

లండన్‌లో వికలాంగుల ఒలింపిక్ క్రీడోత్సవం

20 దేశాలనుంచి 350 మంది పాల్గొనే సూచన

టోకియో, జూన్ 18:

లండన్ శివారులోని స్టోర్క్ మాండెవిల్లే హాస్పిటల్ ఆవరణలో జూలై 25 వ తేదీనుంచి జరుగనున్న 10 వ వికలాంగుల ఒలింపిక్ క్రీడోత్సవానికి జపాన్ ఇద్దరు ఎథ్లెట్‌లను పంపుతున్నది.

కిట్సూయా యోషిడా (27) ఊతకర్రలతోను, టకూమి ఏటో (37) వీల్‌చైర్‌లోను పాల్గొంటారు.

20 దేశాలనుంచి 350 మంది ఎథ్లెట్‌లు ఈ "అంతర్జాతీయ స్టోర్క్ మాండెవిల్లే గేమ్స్"లో పాల్గొంటారు.

క్వీన్స్‌క్లబ్

టెన్నిస్ పోటీలు

భారతీయుల ఓటమి

లండన్, జూన్ 18: ప్రపంచంలోని మేటిలాన్ టెన్నిస్ పోటీలలో ఒక దైన క్వీన్స్‌క్లబ్ అంతర్జాతీయ టెన్నిస్ టూర్నమెంటు నేడిక్కడ ప్రారంభం కాగా ముగ్గురు భారతీయులు ఓడిపోయారు.

ఫలితముల వివరమిది (మొదట పేర్కొన్నవారు గెలుపొందినట్లు)

సింగిల్స్: బ్రాన్సన్ (బ్రాజిల్): ఆకార్ ఆలీ (భారత్) 6-3, 6-1 గేములు.

జాన్ మెకన్రో (అమెరికా) (ప్రేమ్ జత్‌లాల్ (భారత్) 6 2, 6-3

ఇవి కాకుండా మిదటి రౌండ్ మ్యాచీలు.

రెండవరౌండ్: టి. లెజాన్ (రష్యా) ఎన్. కుమార్ (భారత్) 8-6, 6-3.

ఇటలీ, స్వీడన్‌ల విజయం

డేవిస్‌కప్ టెన్నిస్ పోటీలలో

రోమ్, జూన్ 18: ఉత్తర ఇటలీలోని బ్రెషియాలో జరిగిన డేవిస్‌కప్ టెన్నిస్ జోన్‌పామండలం క్వార్టర్ ఫైనల్సు పోటీలో ఇటలీ, హంగరీని 4-1 గేములతో ఓడించింది.

ఇక సెమిఫైనల్సు ఇటలీ, బ్రిటన్‌లకు జరుగుతుంది.

ఫ్లోరిడాలో జరిగిన ఇంటర్ క్వార్టర్ ఫైనల్సులో స్వీడన్ చెకోస్లోవాకియాపై 5-0 మ్యాచీలతో విజయం సాధించింది.

మద్రాసు పాఠశాలల్లో రదీ

మేయర్ అజమాయిషీ

మద్రాస్, జూన్ 19: నగరంలోని ప్రయివేటు, కార్పొరేషన్ పాఠశాలలో ప్రవేశమునకు రద్దీ ఎక్కువగావుంది. విద్యార్థులు ప్రవేశములభించడం కష్టముగా వుందని తల్లిదండ్రులు, ఉపాధ్యాయులనుండి కార్పొరేషన్ అధికారులకు ఫిర్యాదులు వచ్చాయి.

15-వ తేదీన మేయర్ వివిధ ప్రాంతాలలోని మాదుపాఠశాలలను చూచి ఫిర్యాదులలో యథార్థములున్నట్లు గ్రహించారు. చూళై, సుందరరాజపురంలోని పాఠశాలలో ఈ రద్దీ ప్రధానోపాధ్యాయుని పైచేయి చేసుకొనేటంతవరకు వెళ్ళగా మేయరు పరిశీలించారు. పిల్లలకు ప్రవేశము లభించేటట్టు చూడామని హామీ ఇచ్చారు.

"కార్పొరేషన్ అదనపు పాఠశాలలు కలిగించుటకు చర్యలు తీసుకుంటున్నదనీ మరో 12 ఉన్నత పాఠశాలలను ప్రారంభించుటకు అనుమతి కోసం ప్రభుత్వానికి వ్రాసినవున్నట్లు, అయితే వారినుండి ఇంకా సమాధానము రాలేదనీ మా ప్రతినిధి మేయర్ అన్నారు.

1 లక్ష 20 వేల మంది

పాలు సరఫరా

జూలై 1 వ తేదీనుండి కార్పొరేషన్ ప్రాథమిక పాఠశాలల్లో దాదాపు 1,20,000 మంది పిల్లలకు మధ్యాహ్నం పూట పిండిపాలు సరఫరా చేస్తారు. నిరుడు 20 వేలమందికి మాత్రము పాలు సప్లయిచేశారు.

వాతావరణం

మద్రాసు, జూన్ 19: వచ్చే రెండు రోజుల్లో ఆంధ్రప్రదేశ్‌లో చెదురుగా వాన కురవవచ్చును. మద్రాసు నగరములో చెప్పుకోతగ్గంతగా వాన లేదా ఉరుములు జల్లులు పడే అవకాశముంది.

ఆదివారం ఉదయం 10-14 లకు మద్రాస్‌నుండి 2190 కిలో మీటర్లు (1360 మైళ్ళు) దూరంలోని కంగా ప్రాంతములో ఒక మాస్తరుగ భూమి కంపించినట్లు ఇక్కడ వాతావరణ పరిశీలన కార్యాలయంలో నమోదుఅయింది.

ఆఫీసుల నిమిత్తం

ఆరు అంతస్తుల భవనం

యాకుత్పురాలో నిర్మించాలని గృహమండలి యోచన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జూన్ 18 పురపాలిక సంస్థ రంగనాథ్ నగర్ రోడ్డులో కార్పొరేషన్ నుండి తీసుకున్న స్థలంలో ఆరు అంతస్తుల భవనాన్ని నిర్మించాలని గృహ నిర్మాణమండలి ఉద్దేశించినట్లు మండలి అధ్యక్షులు శ్రీ బి. రఘువీరారెడ్డి చెప్పారు.

ఈ భవనములో క్రింద రెండు కాలాలకు, మొదటి రెండు అంతస్తులలో ఆఫీసులకు ఏర్పాట్లు వుంటాయి. ఈ విధముగా ఆ ప్రాంతములో ఒక్కటి బజారు నిర్మించినట్లయినట్లే మండలికి శాశ్వతముగా ఆదాయం వచ్చు నిర్మాణమవుతుంది.

ప్రాథమికపాలన మంత్రి శ్రీ అలపాటి వెంకట్రామయ్య జూలై 1 వ తేదీన యాకుత్పురాలో పాముబావి మండిరమునకు శంకుస్థాపన చేస్తారు.

ఈ మండిరమును 40 వేల ఖర్చులో గృహనిర్మాణ మండలి నిర్మిస్తున్నది. మురికివాడల నిర్మూలన పథకము క్రింద గృహ నిర్మాణమండలి ఈ ప్రాంతములో 400 ఇళ్ళు నిర్మాణమును పూర్తిచేశారు.

శ్రీ సి. రాజగోపాలాచారి

మద్రాస్, జూన్ 19: అన్యాక్రాంతశీల మహాపథనిమిత్తం ఢిల్లీ వెళ్లిన శ్రీ సి. రాజగోపాలాచారి ఇవాళ విమానములో ఢిల్లీనుండి తిరిగివచ్చారు.

ఆకాశవాణి

[తెలుగులో వార్తలు: ఉ: 7; మ: 1-50; సా: 7
ఆంగ్లంలో వార్తలు: ఉ: 8. మ: 1-30; సా: 6; రా: 9]

గురువారం జూన్ 21

హైదరాబాద్ (ఎ)

(405.4 మీటర్లు)

ఉ॥ 6-30 సుప్రభాత 6-35 భక్తి రంజని (విజయవాడనుండి రిలే) 6-55 కార్యక్రమ వివరణ 7-15 సంగీత శిక్షణ (విజయవాడనుండి రిలే) 7-30 విజయవాడలో 8-15 హిం. వా. 8-30 సంగీత పరిచయ కార్యక్రమము 8-45 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమం 1 స్త్రీల కార్యక్రమము 1-30 రేడియో కళాశాల (విజయవాడనుండి రిలే) 2 వినలే 2-10 ఉ. వా. 2-20 వినలే 2-30 వాతావరణ సూచన.

సా॥ 6 సాయంత్ర ప్రకటనలు 6-05 హిం. వా. 6-15 ఉర్దూలో కార్యక్రమము 7-15 మరాఠీ శ్రోతలకు 7-30 పోలీసుల సంఘములో సంస్కృతి: ప్రసంగం 7-40 విరామ సంగీతం 7-45 రాగం, తానం, పల్లవి (మద్రాస్‌నుండి రిలే) 8-30 ఢిల్లీనుండి రిలే 8-30 రేడియో వార్తా చిత్రం 8-40 విరామ సంగీతము 8-45 డి. వి. పలూస్కర్ శాస్త్రీయ సంగీత 8-55 తుంగోజీరావు మెంటు 9-15 ఉ. వా. 9-30 అఖిల భారత నాటక కార్యక్రమము 11 ప్రసార సమాప్తి.

హైదరాబాద్ (బి)

(60.12 మీటర్లు)

ఉ॥ 6-30 ఎ వలె 7-45 ప్రసార సమాప్తి 8.00 ఎ వలె 8.45 ప్రసార సమాప్తి.

(42.02 మీటర్లు)

మ॥ 12.30 ఎ వలె 7.00 సువర్ణ శివరాం 1-30 ఎ వలె 2-00 సువర్ణ శివరాం 2-30 వాతావరణ సూచన.

సా॥ 6-00 ఎ వలె 6-15 గ్రామస్థుల కార్యక్రమము 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7 30 ఎ వలె 9-15 లలిత సంగీత విద్వాన్ దత్యనారాయణ రాయ పోలు సుబ్బారావు వెంకట పార్వతీశ్వరకవుల కృతులు 9-30 ఎ వలె 10-00 ప్రసార సమాప్తి.

విజయవాడ

(857.1 మీటర్లు)

ఉ॥ 6-30 శుభోదయం 6-35 భక్తి రంజని: వెంకటాద్రి సంకీర్తనలు 6-55 ప్రసార విశేషాలు 7-15 సంగీత శిక్షణ 7-30 టి. ఆర్. మహిళాలోకం: వేణువు సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమం (హైదరాబాదునుండి రిలే) 1 టి. ఆర్. మహిళాలోకం: వేణువు 1-30 రేడియో కళాశాల: విశ్వవిద్యాలయాలకు 2 వాతావరణ సూచన.

సా॥ 6 సాయంత్ర ప్రకటనలు 6-05 హిం. వా. 6-15 గ్రామస్థుల కార్యక్రమము 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 హిం. వా. 7-45 రాగం, తానం, పల్లవి (మద్రాస్‌నుండి రిలే) 8-30 సంగీతం (ఢిల్లీనుండి రిలే) 8-40 లలిత సంగీతం 8-55 ఈనాటి పాట్లు మెంటు 9-15 ఫిల్మ్ సంగీతం 9 80 అఖిల భారత నాటక కార్యక్రమము 11 ప్రసార సమాప్తి.

మద్రాస్ (ఎ)

(416.7 మీటర్లు)

ఉ॥ 6-45 మంగళ గానం 6-50 భక్తి ప్రాచీన్ గల్ 7 వాద్యగోష్ఠి 7-10 శేటి కార్యక్రమవివరణ 7-15 టి. వా. 7-30 మీనాక్షి 8 మధురగీతం 8-15 ప్రసార సమాప్తి.

మ॥ 1 మహిళామండలి: స్త్రీలకార్యక్రమము 1-30 గానమంజరి 1-40 హిం. వా. 1-50 గిరిజమంజరి 2 టి. వా. 2-10 వాతావరణ సూచన.

సా॥ 6-30 పయ్యూరి ఎస్. ఏకాంబరంపిళ్లై వాద్యస్వరం 6-05 ప్రాంతీయ కెయిడిగల్ 6-15 గ్రామస్థులకు 7 వార్తా సమీక్ష 7-15 టి. వా. 7-30 వాతావరణ సూచన (క్రం 7-40 బాంగ్‌విలాస్: తమిళ సీరియల్ రూపకము 8 పాట చేస్తుకుందాం 8-10 గీతమంజరి 8-30 (ఢిల్లీనుంచి రిలే) 8-40 వాద్యసంగీతం 8-45 సంగీతమాల ఎ. నారాయణ అయ్యర్ గోటువాద్యం 9-30 అఖిలభారత నాటక కార్యక్రమము 10-30 ప్రసారసమాప్తి.

మద్రాసు (బి)

(211.8, 60.98 మీటర్లు)

ఉ॥ 6-45 ఎ వలె 7-15 సంగీత మంజరి 7-30 ఎ వలె 8-15 ప్రసార సమాప్తి.

(211.3, 49.80 మీటర్లు)

మ॥ 12 కార్మిక కార్యక్రమం (తిరుచ్చినుండి రిలే) 12-30 ప్రసార సమాప్తి 1 కదంబం 1-40 గీతమంజరి 2 మధుర గీతం 2-10 ప్రసార సమాప్తి.

(211.3, 60.98 మీటర్లు)

సా॥ 5-30 పాశ్చాత్య సంగీతం 5-50 సాయిక ప్రకటనలు 6-05 ఎ వలె 6-15 కార్యక్రమ వివరణ 6-20 ముడిగొండా పి పుత్తూరం 7-15 కీర్తన, వేణువు: విలయ విదా ంసులు 7-45 రాగం, తానం, పల్లవి (తిరుచ్చినుండి రిలే) 8-30 (శ్రోతల కోరిన పాటలు 9-15 ఆంగ్ల ప్రసంగం 9-30 అఖిల భారత నాటక కార్యక్రమం. 11-00 ప్రసార గీత కార్యక్రమంలో 7 గురు విప్లవకారులు మరణించారు. 12 మంది గాయపడ్డారు.

మరి కొన్ని వార్తలు

మద్రాసు

మద్రాసు, జూలై 19

నవరత్న (8 గ్రాములు) రు. 100.00
మైసూరు బంగారం (10 గ్రాములు) రు. 128.15
మూసా బంగారం (10 గ్రాములు) రు. 126.15
వెండి దిమ్మలు కిలో (1 కిలో గ్రాం) రు. 219.50
వెండి పిల్లర్ ధర (10 గ్రాములు) రు. 2.28

వేరుశెనగ నూనె

మద్రాసు గిడ్డంగిపై పిల్లరదా ఎక్సె

కావలెను

ఈ క్రింది ఊళ్లలో ఆంధ్రపత్రిక, చిత్ర వారపత్రిక, భారతులను వారి స్వంత బాధ్యతపై విక్రయించుటకు న్యూస్ వెండర్లు కావలెను.

ఊరు.	జిల్లా.
పరవస్తు పేట	శ్రీకాకుళం
పెనుగంచిప్రోలు	కృష్ణా
కొర్వటినగరం	చిత్తూరు.

మేనేజరు,
ఆంధ్రపత్రిక.

కావలెను

P.U.C., S.S.L.C., H.S.C. & Matric పాస్ లేక ఫెయిల్ విద్యార్థి, విద్యార్థినులకు టెలిఫోన్ ఆపరేటర్లుగను, ఫ్రీ లేన్ ఆపరేటర్లుగను, టెలిగ్రాఫిస్టులుగను శిక్షణ లభ్యమగును, అసిస్టెంటు స్టేషన్ మాస్టర్లుగను 2 నెలలలో ట్రయినింగ్ ఇవ్వబడును. మంచి ఉద్యోగ అవకాశములు గలవు. Prospectus&Application Formకు 50 n.p. పంపవలెను.

A. T. & W. T. College
Bhavarithota, Guntur-1.

ప్రపంచములో నేను ఏ ఒక్కరిని పిచ్చివాండ్లను గా ఉండ విధమ గ్యారంటీగా ఒక్క రోజు వైద్యములో గుణమువిచ్చును.
పదిరోజుల మందు ఖర్చు రు. 25
మెంటల్ ఆయిల్ రు. 8

రాజవేద పండిత మనోహర్ లాల్ మిశ్ర,
హుస్సేని ఆలమ్ ఆశ్రమ్
కాశ్ మైదాన్ ఖాన్, చార్ మినార్
హైదరాబాద్ - ఆంధ్రప్రదేశ్

డెంటానిక్

అంటి సెప్టిక్ టూత్ పౌడరు



శక్తివంతమైన క్రిమి నాశిని. దుర్గంధహారిణి. చిగుళ్ళను రక్షించి, దంతములకు మెరుగు నిచ్చును. డెంటానిక్ నకు క్లోరోఫిల్ చేరుట వలన నోటి యందలి జబ్బులను రాపియుడు.

పిప్పి మరియు క్లోరోఫిల్ తో లభించును.

బెంగాల్ కెమికల్
కలకత్తా : బొంబాయి : కాన్పూరు.
ముఖ్యమైన స్టేటుకు డిస్ట్రిబ్యూటర్లు :
మెసర్సు ఆర్. ఎల్. గౌండర్ & కం.,
59, బందరువీధి, మద్రాసు-1.
ఆంధ్ర స్టేటుకు డిస్ట్రిబ్యూటర్లు :
మెసర్సు సత్యనారాయణ ఫార్మసీ,
కుమ్మరివీధి, విజయవాడ-1 & విజయనగరం.



హోల్ సేలర్లు : దాదా & కంపెనీ,
86, కైమ్సువాయుబ్ వీధి, మద్రాసు-3.

ఢిల్లీలో జరిగిన అణ్వస్త్ర వ్యతిరేక మహాసభలో పాల్గొన్న విదేశీ ప్రతినిధులు—పై వరుసలో రిచర్డ్ గ్రెండ్ నిబీడల్సు (ఘానా) ఎం. జె. ముస్టే (అమెరికా) కమల్ జంబీలా (అరబ్ రిపబ్లిక్) డానస్ డోలీ (ఇటలీ) క్రింది వరుసలో గ్రాహం బోస్టో (లండన్) హెరాల్డ్ పేడర్ (వాషింగ్టన్) డోబాల్డు గ్రూమ్ (ఇంగ్లండు).

జలమార్గాలు జాతీయం చేయ ప్రభుత్వ తిరస్కృతి

సాంకేతిక సిబ్బందిలేని ఈ పరిస్థితిలో ఈచర్యవల్ల ప్రయోజనంలేదని అభిప్రాయం

న్యూఢిల్లీ, జూన్ 18: ముఖ్యమైన జలమార్గాలను జాతీయ జలమార్గాలుగా ప్రకటించాలన్న లోక్ సభ అంచనాల సంఘ సూచనను ప్రభుత్వం నిరాకరించింది. రవాణా శాఖకు సంబంధించిన పార్లమెంటు సలహాసంఘం సమావేశంలో ఈ విషయం వెల్లడయింది.

గంగా బ్రహ్మపుత్ర జలమార్గాన్ని ముందు జాతీయ జలమార్గంగా ప్రకటించి చూడాలని అంచనాల సంఘం సిఫార్సుచేసి వున్నది.

తగిన నిధులు, అనుభవజ్ఞులైన సాంకేతిక సిబ్బందిలేని ఈ పరిస్థితిలో జాతీయ జలమార్గాంగా ప్రకటించడం వల్ల సిద్ధించే ప్రయోజనం ఏమీ వుండబోదని ప్రభుత్వం తెలియ జేసింది.

దేశంలోని జలమార్గాల వ్యాపారవాణా అభివృద్ధికి వెనుకటి బలిచే రాష్ట్ర ప్రభుత్వాలకు, గంగ బ్రహ్మపుత్ర జలమార్గ రవాణా సంస్థకు తగిన ఆర్థిక సాంకేతిక సహాయం అందజేస్తూ వుండగలమని సూచించింది.

రాష్ట్రాల మధ్య సరుకుల రవాణా ప్రస్తుత పరిస్థితి దాని అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలు గురించి నౌకా నిర్మాణశాఖ మంత్రి శ్రీ రాజబహదూర్ వివరించారు. రాష్ట్రాల మధ్య కప్పందం జరగడానికి కృషిచేశామని, కొన్ని మార్గాలలో రవాణా అభివృద్ధి అయిందని వివరించారు. ఏడాది క్రితం ఈ కప్పందాలను సమీక్షించడానికి రాష్ట్రాలు అంగీకరించాయి.

పాట్నాకు రాజేన్ బాబు తిరుగు ప్రయాణం

శ్రీ ఆర్. ఆర్. దివాకర్ ప్రభృతుల వీడ్కోలు

న్యూఢిల్లీ, జూన్ 19: అణ్వస్త్ర వ్యతిరేక మహాసభను ప్రారంభించడానికి ఇక్కడకువిచ్చేసిన మాజీ రాష్ట్రపతి డా॥ రాజేంద్రప్రసాద్, ఈ వుదయం విమానంలో పాట్నాకు తిరిగి వెళ్ళారు.

విమానాశ్రయంలో గాంధీ శాంతి సంస్థ అధ్యక్షులు శ్రీ ఆర్. ఆర్. దివాకర్, ఢిల్లీ మహాసభ నిర్వాహకులు, రాష్ట్రపతి మిలటరీ కార్యదర్శి, మిత్రులు పలువురు వీడ్కోలిచ్చారు.

ప్రశాంతుడేగాదు ప్రళయరుద్రుడుకూడ

భారతీయుని స్వభావం : ప్రధానమంత్రి వ్యాఖ్య

న్యూఢిల్లీ, జూన్ 18: భారతీయులు అమిత శాంత స్వభావులని, అయితే ఒక్కొక్కప్పుడు ఎంతటి దౌర్జన్యాలకైనా దిగి క్రమమార్గం తప్పుతారని భారత ప్రధాని శ్రీ నెహ్రూ నేడిక్కడ అణ్వస్త్ర వ్యతిరేక మహాసభలో ప్రసంగిస్తూ పేర్కొన్నారు.

హింసా, అహింసా రెండూ జీవిత దృక్పథంలో పెనవేసుకొన్న విచిత్ర వ్యక్తులుగా భారతీయులను అభివర్ణించారు.

"సాధారణ భారతీయుడు అణువంతటి క్రిమిపై కాలుపడకుండా జాగ్రత్త వహిస్తాడు. కాని అతడు మానవులపట్ల అంతటి కరుణా కటాక్షాలు చూపకపోవచ్చు" అని వ్యాఖ్యానించారు కూడా.

ఉన్నతోద్యోగులపోటీపరీక్షలు

ఒకే పరీక్షగా భావించాలనే సూచనకు ప్రభుత్వం తిరస్కృతి

న్యూఢిల్లీ, జూన్ 18: ఐ. ఏ. ఎస్, పోలీస్ సర్వీస్, ఫారిన్ సర్వీస్, సెంట్రల్ సర్వీసులు క్లాసు I, క్లాసు II లను ఒకే పోటీపరీక్షగా పరిగణించాలని యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ యిచ్చిన సలహాను కేంద్రప్రభుత్వం అమోదించలేదు.

అందుకు కారణాలను వివరిస్తూ ఆంతరంగిక మంత్రిత్వశాఖ లోక్ సభకు నేడు నివేదికను సమర్పించింది.

మంత్రిత్వశాఖ కమీషన్ సలహాను నిరాకరించటానికి మూడు కారణాలు తెల్పింది.

1. ఐ.ఏ.ఎస్, ఐ.ఎఫ్.ఎస్, సెంట్రల్ సర్వీసులు, ఐ.పి.ఎస్. పరీక్షలలో అభ్యర్థులు వేర్వేరు సంఖ్యల్లో వేర్వేరు ప్రాయభలసీయున్నది. పర్సనాలిటీ పరీక్షలకయితే మార్కులకూడా వాటికి వేర్వేరుగానే వున్నాయి. ఉదాహరణకి సివిల్ జాబితాలు మూడు వేర్వేరు జాబితాల్లో ప్రకటింపబడుతున్నాయి. అందువల్ల ఈ పరీక్షలన్నింటినీ ఒకే పోటీ పరీక్షగా భావించే వీలులేదు.

2. ఈ సంయుక్త పోటీ పరీక్షను ఒక పరీక్షగా ఏర్పాటు చేయాలంటే ఐ.ఏ.ఎస్, ఐ.పి.ఎస్.కు హాజరయ్యే అభ్యర్థులను రెండింటిగా పరిమితం చేసేటట్టు నిబంధనలను సవరించాల్సి వున్నది. అందువల్ల చట్ట సంబంధమైన ఇబ్బందులు కల్గుతాయి.

3. 20-21 సంవత్సరాల వయస్సులో ఐ. ఏ. ఎస్. పరీక్షకుపబ్లిక్ అభ్యర్థులను ఏ. ఏ. ఎస్. ఇతర కేంద్రసర్వీసులకు హాజరుకావటంగా కమీషన్ చెప్పుకున్నందున ఈ సంయుక్త పోటీ పరీక్షను మూడు వేర్వేరు పరీక్షలుగా చేయాలని ప్రభుత్వం అభిప్రాయపడింది.

మూర్తి 1961 వరకు ప్రభుత్వం 12,980 కేసులను కమీషన్‌తో సంప్రతించింది. అందులో పాలింటిలో మాత్రం ప్రభుత్వం కమీషన్‌తో ఏకీభవించలేదు.

ఐ. ఏ. ఎస్. కు మాటిగాజరిగే నియామకాలవిషయంలో అభ్యర్థులకు ప్రొబేషన్ శిక్షణని పొడిగించాలని, ఐ. ఏ. ఎస్., ఐ. పి. ఎస్.కు ప్రమోట్ చేయబడిన రాష్ట్రసర్వీసు ఆఫీసర్లకు ఒకవేడాది ప్రొబేషన్‌ను యేర్పాటు చేయాలని ప్రభుత్వం కమీషనుతో ఏకీభవించింది.

పార్లమెంటు కాంగ్రెసు పార్టీ

ఒక కార్యదర్శి వదవికి పోటీలేకుండా ఎన్నిక

న్యూఢిల్లీ, జూన్ 18: పార్లమెంటు కాంగ్రెసుపార్టీ కార్యదర్శులలో ఒకరుగా రాజ్యసభ సభ్యుడు శ్రీ ఆర్. ఎస్. పంధూరి ఎన్నిక కావటంఖాయమని నేడు తేలిపోయింది.

మొత్తం ముగ్గురు కార్యదర్శులలో ఇద్దరు లోక్ సభ సభ్యులనుంచీ, ఒకరు రాజ్యసభ సభ్యులనుంచీ ఎన్నిక అవుతారు. రాజ్యసభ సభ్యులలో ఈపదవికి ప్రతిపాదించబడిన మిగతా ఇద్దరూ శ్రీ పంధూరికి అనుకూలంగా ఉపసంహరించుకొన్నారు.

లోక్ సభ సభ్యులనుంచి ఎన్నిక కావలసిన ఉపసభాపతిపదవికి ప్రతిపాదించబడిన శ్రీ కృష్ణమాచారి, శ్రీ కె. హనుమంతయ్యలలో ఎవరూ ఇంతవరకూ రంగంనుంచి నిష్క్రమించలేదు. ఉపసంహరణకి గడువు రేపటి వరకూ వుంది.

రైలుప్రమాదాల విచారణసంఘం

పార్లమెంటు సభ్యులకు సభ్యత్వమిచ్చే అవకాశం

న్యూఢిల్లీ, జూన్ 18: ప్రభుత్వం నియమించిన రైలుప్రమాదాల విచారణ సంఘంలో పార్లమెంటు సభ్యులకు సభ్యత్వమివ్వాలనే సూచనను జాగ్రత్తగా పరిశీలిస్తామని రైల్వేమంత్రి సర్దార్ స్వరణ్ సింగ్ నేడు రాజ్యసభలో హామీనిచ్చారు.

ఈ సంఘంలో పార్లమెంటు సభ్యులెవరూ లేరని సభ్యులుచేసిన ఆరోపణపై శ్రీ సింగ్ పై విధంగా అన్నారు. సభ్యులుగా నియమించబడిన ముగ్గురు పార్లమెంటు సభ్యులసభ్యత్వం పూర్తయిపోయింది. శ్రీ హెచ్. ఎన్. కుంజ్రు రాజ్యసభ సభ్యులుగా వుండేవారు. మిగతా యిద్దరు లోక్ సభ సభ్యులుగా వుండేవారు.

నదీజలాల వివాదంపై ట్రిబ్యూనల్ ఏర్పాటు ప్రసక్తి

మైసూరు అభ్యర్థన ప్రతి ఏదీ తమకు అందలేదని ముఖ్యమంత్రి ప్రకటన

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాదు, జూన్ 18: కృష్ణా గోదావరి నదీజలాల వివాదాన్ని ట్రిబ్యునల్‌కు నివేదించాలని కేంద్రప్రభుత్వమునకు మైసూరుప్రభుత్వ అభ్యర్థనప్రతి ఆంధ్రప్రభుత్వానికి అందలేదని ముఖ్యమంత్రి శ్రీ సీలం సంజీవ రెడ్డి శ్రీ తెన్నేటివిశ్వనాథంగారి ప్రశ్నకు జవాబుచెప్పారు.

అనుబంధ ప్రశ్నలకు జవాబు చెబుతూ, కేవలం పత్రికలలో వచ్చిన వార్తలు చూసి, రాష్ట్రప్రభుత్వం వ్యవహరించిందని ముఖ్యమంత్రి అన్నారు.

శ్రీ విశ్వనాథం : పత్రికలలో వచ్చిన వార్తలు కాదండీ; కానన పథకాల సంయుక్త సమావేశంలో మైసూరు గవర్నరు ప్రసంగంలో ఈ సంగతివున్నది. అందువల్ల ఇప్పుడయినా మైసూరు అభ్యర్థన ప్రతిని ఈ ప్రభుత్వం తెప్పిస్తుందా?

ముఖ్యమంత్రి : అలా చేసినందున మనకు వచ్చే ప్రత్యేక ప్రయోజనం ఏమి వుంటుంది?

శ్రీ తెన్నేటి : మైసూరు అభ్యర్థనను కేంద్రం అమోదించివుంటే, మనం సుల్తాతీపంపు కార్యక్రమం అపు చేయించాలని కేంద్రాన్ని అడుగవచ్చు.

ముఖ్యమంత్రి : మనకు అధికారయుతంగా మైసూరు అభ్యర్థన విషయం తెలియదు.

శ్రీ వావిలాల : మైసూరు అభ్యర్థనను కేంద్రం అమోదించలేదని, త్రిప్పి పంపిందని పత్రికలలో పడింది.

ముఖ్యమంత్రి : అలా అయితే మరి మంచిది. మనం కేంద్రానికి వ్రాయవలసిన అవసరంలేదు.

శ్రీ తెన్నేటి: అలాకాదు. మైసూరు అభ్యర్థన ఏమిటో మనకు తెలిసివుంటే, ముందు ఎలా వ్యవహరించాలో మనం నిర్ణయించుకోవచ్చు. కనుక తెప్పిస్తావా?

ముఖ్యమంత్రి : ఆలోచిస్తాను.

పరిపాలనా సంస్కరణలు

"పరిపాలనా సంస్కరణలసంఘం" చేసిన సిఫార్సులు, వాటిలో ఎన్నింటిని ప్రభుత్వం అమోదించింది. ఎన్నింటిని అమలుచేసింది. ఈ వివరాలన్నీ పొందుపరుస్తూ ఒక సమగ్రపత్రాన్ని సభవారికి అందచేస్తామని ముఖ్యమంత్రి శ్రీ సంజీవ రెడ్డి నేడు శాసనసభలో హామీయిచ్చారు.

ఈ సమస్యపై వచ్చిన ప్రశ్నలసందర్భంలో, ప్రతిపక్ష ఉపనాయకుడు శ్రీ తిరుమల రాగిరెడ్డి చేసిన సూచనను అమోదించి ముఖ్యమంత్రి ఇందుకుసంబంధించిన పూర్తి భోగట్టాను సభ్యులకు అందజేస్తామన్నారు.

ప్రభుత్వ శాఖాధిపతులను సచివాలయ కార్యదర్శులతో కలుపవలసిన సంఘమూచివపై ప్రభుత్వం ఇంకా ఎలాంటి నిర్ణయము గైకొనలేదని ముఖ్యమంత్రి చెల్లడించారు.

2 లక్షల విలువైన దొంగ బంగారం

బొంబాయి కస్టమ్స్ అధికారుల స్వాధీనం

బొంబాయి, జూన్ 18: శనివారం నాడు భారతీయజాతీయ నౌక 'సర్దారీ పటేల్'ను పరిశోధించి బొంబాయి కస్టమ్స్ అధికారులు 2000 తులాల దొంగ బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు. దీనివిలువ సుమారు రు 2 లక్షల 60 వేలు.

ఈ నౌక బొంబాయి, పర్షియన్ మహాసముద్ర తీరపు కేరళ ముఖ్య నౌకాపోకలు జాగిస్తుంది.

శాంతిమార బిస్కట్

రుచికరం మరియు పుష్టికరం

కేకర్ క్రిమ్, ఫ్రూట్ క్రిమ్, ఆరెంజ్ క్రిమ్, స్టార్ కేక్, కస్టర్ క్రిమ్, బటర్, సెంట్, అండ్ వర్క్, ఫ్రిక్, రోయల్ క్రంచ్

శ్రీ భీమేశ్వరస్వామివారి దేవస్థానము

మైదుకూరు (కడపజిల్లా)

ఇండ్ల స్థలముల యాలం ప్రకటన

శ్రీ స్వామివారి శాలాకు మైదుకూరులోని సర్వే నెం 109; 172 భూమి సుమారు యు 4-13 ల మెట్టభూమిని అనువైనవిగా యిండ్ల స్థలములుగా విభజించి, ఒక్కొక్క ప్లాటు ప్రకారం తే 8-7-62 ది వుదయం గం॥ 10 లకు సదరు భూమిదగ్గర బహిరంగయాలంలో విక్రయించబడును.

సదరు యాలంలో పాల్గొనదలచినవారు రు. 100/-లు చొప్పున ప్రథమ ధర పరు చెల్లించవలయును.

యాలం షరతులు, ప్లాటు వివరములు నగరాలం ప్రొద్దుటూరిలోని సదరు దేవస్థానం ఆఫీసులో తెలుపబడును.

తే 16-6-1962 ది
ప్రొద్దుటూరు

(సం) సి. చంద్రహాస్
దేవస్థానముల కార్యనిర్వహణాధికారి.



మీ ఉత్తరాలు పెందరాళే పోస్టు చేయండి

సరిగ్గా తపాలు కట్టేవేళకు అసంఖ్యాకంగా ఉత్తరాలు వచ్చిపడితే పోస్టాఫీసువారికి చాలా యిబ్బందిగా వుంటుంది. అందువలన కొన్ని ఆ రోజు తపాలో వెళ్ళలేకపోవచ్చునేమో కూడా.

పెందరాళే పోస్టు చేస్తే మీ ఉత్తరాలు ఆ రోజే బయలుదేరడానికీ, ఆలస్యం లేకుండా గమ్యస్థానం చేరడానికీ వీలు కలుగుతుంది.

ప్రాసిన ఉత్తరాలు ఎప్పటికప్పుడే పోస్టుచేసి, మీవంతు కూడా రద్దీ ఏర్పడకుండా సహాయం చేయండి.

మీసౌకర్యం కోసం
మాతో సహకరించండి

తంతి, తపాలా శాఖ

DA 62/166



గంటల పంచాంగం

శ్రీ శుభకృన్నామ సం॥ జ్యేష్ఠ బ॥ తదియ
1962 సం॥ జూన్ 20 బుధవారం
ఇం॥ తదియ రా॥ 2-59; ఉత్తర షార
రా॥ 12-2; వర్జ్యం ప॥ 8-42 ల
10-14 తు॥; వర్జ్యం రా॥ 3-50 ల
5-21 తు॥.
ఇం॥ చవితి జూన్ 21 గురువారం
గు॥ చవితి రా॥ 12-58; శ్రవణం
రా॥ 10-49; వర్జ్యం రా॥ 2-35 ల
4-6 తు॥.

ఆంధ్రపత్రిక

ఒకరోజేయని యొనరించిన
పరపర యుపనిషదు తన సుపంబున కగు దా
కొదంబు పని సేయుటకిని
తకాయుడను నరమవర్మపతముం తెల్పెన్.
(మహాభారతము)

శ్రీ శుభకృన్నామ సం॥ జ్యేష్ఠ బ॥ తదియ
బుధవారం

మద్యనిషేధం

మద్యనిషేధం అమలు పద్ధతిని గురించిన రహస్యాలు కొన్ని కొన్ని ఇప్పుడు బయటికి వస్తున్నాయి. బయటికి వస్తున్నాయి అంటే విషయం తెలిసినవారు, ప్రజాప్రతినిధులయినవారు బహిరంగంగా మద్యనిషేధాన్ని ఖండించకపోయినా ఇందువల్ల ఆనిషేధాన్ని అమలుజరుపుతున్న శాఖలో లంచగొండితనం ఎట్లా విరివిగా పెరిగిపోతున్నదో ఆరోపణల రూపేణా బయట పెడుతున్నారు. ఇది నిజమో, అబద్ధమో తెలియకపోయినా తూర్పుగోదావరిజిల్లా పరిషత్తులో శాసన సభ్యులయినవారు ఈ ఆరోపణలు చేసినందువల్ల ఇందులో కొంత నిజం లేకపోలేదనే అనిపిస్తున్నది.

రాష్ట్రం అంతటా దొంగసారాయి బట్టీలున్నాయన్న విషయం అందరికీ తెలిసిందే. అంతేగాక ఇది చాలా లాభసాటి వ్యాపారంగా సాగుతున్నదని కూడా విషయం తెలిసిన వారు చెబుతూ వున్నందువల్ల తెలుస్తున్నది. కొందరు అభిజ్ఞులు ఏమంటున్నారంటే మద్యనిషేధంపెట్టక ముందుకన్నా మద్యనిషేధంపెట్టినతర్వాతనే త్రాగుడు అధికమైందంటున్నారు. ఇది కూడా ఎంతవరకు నిజమో తెలియదు గాని పోలీసులు దొంగసారా బట్టీలమీద చేస్తున్న దాడులనుబట్టి చూస్తే ఈ అలవాటు పూర్వంకన్నా విరివి అయిపోయిందని ఒప్పుకోకతప్పని పరిస్థితి ఏర్పడుతున్నది.

నిజం ఆలోచిస్తే, మద్యనిషేధం అమలు విషయంలో ఎవరూ శ్రద్ధ వహించడం లేదు. పైగా మద్యనిషేధాన్ని గురించి ఉపన్యాసాలు చెప్పే కొందరు మద్యాలను సేవించడం కూడా వుండటం ఈ నిషేధం సరిగ్గా అమలు జరక్క పోవడానికి ప్రధాన కారణం అనిపిస్తుంది. ఈ పెద్దలు అన్న శబ్దంలో మంత్రి పదవులలో వున్నవారు కూడా వున్నారని కొందరు అంటారు.

ఇక అధికారుల విషయం చెప్పనక్కర లేదు. వారు ఈ అకటావికటమైన పరిస్థితిని ఉపయోగించుకొని, రాష్ట్రవ్యాప్తంగా భారీ ఎత్తున, చిల్లరగాను సాగుతున్న దొంగసారా వ్యాపారం ఆధారంగా అవినీతిపాలు కావడం, ఆశ్చర్యంకాదు. అందు చేతనే శాసనసభ్యులు కూడా ఈ నిషేధాన్ని సరిగ్గా అమలు జరపాలంటే ఇప్పటి పద్ధతులు పనికిరావని, వేరుమార్గాలను అనుసరించాలని సూచిస్తున్నారు. ఇంతకీ తూర్పు గోదావరిజిల్లా పరిషత్తు సమావేశంలో జిల్లా కలెక్టరు శ్రీ వేపా కూడా ఇట్టి అవినీతిని గురించి, లంచగొండితనాన్ని గురించి సభ్యులు ఆరోపణలను ఖండించక తగిన చర్యలు తీసుకోగలమని సభ్యులకు హామీ ఇచ్చారంటే ఈ ఆరోపణలు పూర్తిగా అసత్యాలు అని అనడానికి ఎవ్వరూ సాహసించరనే అనుకోవలసివుంది.

దీని సారాంశం ఏమిటంటే, రాష్ట్రంలో మద్యనిషేధం విఫలమైంది. మద్యం కన్నా ఘోరమైన సారాయములు జనంలో వాడుకలోకి వస్తున్నాయి. ఇది రహస్యంగా జరగవలసినపని కాబట్టి, ప్రజలలోను, అధికారులలోను కూడా అవినీతి పెరుగుతున్నది. ఈ రహస్య వ్యవహారాన్ని ఒక వీరకృత్యంగా భావించే లక్షణం కూడా కొందరిలో ప్రబలుతోంది. చట్టాన్ని రహస్యంగా భంగంచేసే అలవాటు కొన్ని వర్గాల ప్రజలలో అధికమౌతోంది. ఇది రాష్ట్ర శ్రేయస్సుకు ఎంతమాత్రం మంచిది కాదు.

అదీగాక ప్రభుత్వం ఈ మద్యనిషేధంవల్ల కావలసినంత ఆదాయాన్ని పోగొట్టుకుంది. కాని అందువల్ల ఫలితంమాత్రం దక్కడంలేదు. ఆఖరికి ఇది ప్రతిమూ చెడ్డదీ; ఫలమూ దక్కలేదు అన్న సామెతకు అనుగుణంగా తయారైంది. అనాదినుంచీ గీత వృత్తిలో వున్న జనం దెబ్బతినడమేగాని, ఆవృత్తి రహస్యపుబట్టీల పేరుతో మరికొన్ని వర్గాల చేతుల్లోకి పోయింది. అనగా ప్రభుత్వం ఈ విషయంలో సాధించింది ఏమీ లేదనిఅర్థం. కాబట్టి ఇప్పటికైనా ఈ విషయాన్ని గురించి తగిన పరిశీలన చేయించి, మద్యనిషేధం అమలుకు తీవ్రతరమైన విధానాన్ని ప్రభుత్వం అవలంబించాలి.

అవకతవకగా మద్యనిషేధం అమలు

గుంటూరుజిల్లా కాంగ్రెసు విమర్శ: గట్టిచర్యలు తీసుకోవాలని అభ్యర్థన

(స్వకీయ విలేఖరి)

తెనాలి, జూన్ 18: రాష్ట్రంలో మద్యనిషేధం అమలులో చాలా అవకతవకలు జరుగుతున్నదని, ముఖ్యంగా అమలు జరగడంలేదని, ముఖ్యమంత్రి ప్రభుత్వాన్ని కోరుతూ గుంటూరుజిల్లా కాంగ్రెసు కార్యవర్గం వారు ఇక్కడ జిల్లా కాంగ్రెసు కార్యాలయంలో సమావేశమై తీర్మానించారు.

ఈ సమావేశానికి శ్రీ బెజవాడ సత్యనారాయణగారు అధ్యక్షత వహించారు.

గుంటూరు పురపాలక సంఘం ఎన్నికలను ఎప్పటికప్పుడు జాయిదా వేస్తున్నారని, ప్రజాస్వామ్యంలో ఇలాంటి ఖర్చు మార్జనీయం కాదని, ఎలాంటి ఆలస్యం లేకుండా పురపాలక సంఘం ఎన్నికలు జరిపించాలనికూడా వీరు తీర్మానించారు. ఆంధ్రప్రదేశ్‌లో బాల్యవివాహాలు నిర్మూలనకు స్థాపనపట్ల హర్షం ప్రకటిస్తూ, దానిని గుంటూరులో ఆంధ్రరత్న శ్రీ దుగ్గిరాల గోపాలకృష్ణయ్యగారిపేర స్థాపించాలని సూచించారు.

త్వరలో మద్యనిషేధ చట్టం సవరణ

చిత్తూరులో ఎక్సయిజుమంత్రి శ్రీ అప్పారావు వివరణ

చిత్తూరు, జూన్ 16: మద్యనిషేధ శాఖామంత్రి శ్రీ ఎం. ఆర్. అప్పారావు ఇక్కడ పత్రికావిలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ మద్యనిషేధ చట్టం ఫలప్రదంగా అమలు జరిగేటట్లు చేయడానికిగాను త్వరలో నే ఆ చట్టాన్ని సవరించాలని రాష్ట్ర ప్రభుత్వం నిశ్చయించిందని చెప్పారు.

మంత్రి శ్రీ అప్పారావు మద్రాసునుంచి ఇక్కడకు రాగానే జిల్లా మద్యనిషేధ శాఖాధికారి శ్రీ లక్ష్మీనారాయణ ప్రభృతులు, తనిఖీ ఉద్యోగులు ఆయనకు స్వాగతం చెప్పారు. జిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ శాదముని రెడ్డి, కార్యదర్శి శ్రీ సుబ్బారాయుడు, కాంగ్రెసు కార్యకర్తలు శ్రీ విశ్వనాథం, శ్రీ రామచంద్రన్ ప్రభృతులు ఆయనను కలుసుకొని పుష్పమాలలు సమర్పించారు.

సాయంకాలం జిల్లా పరిషత్తు కార్యాలయంలో జరిగిన మద్యనిషేధ సమస్యల పరిశీలక సంఘ సమావేశంలో మంత్రి శ్రీ అప్పారావు పాల్గొని ఉద్యోగులతో చర్చలు జరిపారు.

శ్రీ పటాస్కర్ మధ్యప్రదేశ్ గవర్నర్‌గా కొనసాగింపు

న్యూఢిల్లీ, జూన్ 18: మధ్యప్రదేశ్ గవర్నర్‌గా అయిదేళ్ళ పదవి కాలం పూర్తి చేసిన శ్రీ హెచ్. వి. పటాస్కర్ మరికొంతకాలం ఆ పదవిలో వుంటారని నే డిక్కడ రాష్ట్రపతి భవనంనుండి ప్రకటన వెలువడింది.

జాతీయ సమైక్యతా సాధనలో కాంగ్రెసువారి బాధ్యత

కార్యకర్తలకు శ్రీ సంజీవయ్య సలహా

హైదరాబాద్, జూన్ 18:

కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ దామోదరం సంజీవయ్య నేడు ఇక్కడ గాంధీభవన్‌లో కాంగ్రెసు కార్యకర్తల సమావేశములో మాట్లాడుతూ "నెహ్రూ తరువాత ఏమిటి?" అనే మీమాంసను వదలి ప్రజలందరు ప్రధానమంత్రి నాయకత్వమున జాతీయ సమైక్యతకోసము కృషిచేయాలని అన్నారు.

సమావేశానికి ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కొట్టపాటి బ్రహ్మయ్య అధ్యక్షత వహించారు. ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి కాంగ్రెసు అధ్యక్షునికి స్వాగతము చెప్పారు.

శ్రీ సంజీవయ్య ఇలా అన్నారు: కాంగ్రెసువారు పల, మత, భాషా సంబంధమైన విచ్ఛిన్నకర శక్తులను ఎదుర్కొనుటలో ప్రజలకు నాయకత్వము వహించవలసి వున్నందున వారిపై అత్యధికమైన బాధ్యతవుంది. అనేక ఘనవిజయాలు సాధించిన కాంగ్రెసు ఈ క్లిష్ట సమయంలో తన బాధ్యతను నెరవేర్చగలదని ఆశిస్తున్నాను.

సంస్థలోవున్న, శాసనసభలోవున్న ప్రభుత్వములోవున్న కాంగ్రెసువారు యువకులను, మేధావులను జాతీయ సంస్థల స్థానాలను నడ్డచెప్పి కాంగ్రెసులో చేర్చుటకుయత్నించాలి. గ్రామీణప్రజల ఆర్థిక అభ్యున్నతికి తొడ్పడే రచనాత్మక కార్యక్రమమును కాంగ్రెసువారు చేపట్టాలి.

కాంగ్రెసు సేవాదళమువకు పునరుద్దీపన అవసరముగా కనిపిస్తోందనీ, ప్రదేశ్ కాంగ్రెసు పెద్దలు ఈ విషయమై శ్రద్ధవహించి తక్షణ కార్యక్రమమును తయారుచేయాలని శ్రీ సంజీవయ్య చెప్పారు.

ప్రారంభములో ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి మాట్లాడుతూ దేశము క్లిష్ట పరిస్థితులలో వుందని అన్నారు. పల, మత, భాషా సంబంధమైన కీచులాటలు దేశ సమైక్యతకు భంగకరముగా వున్నాయని చెప్పారు.

"కాంగ్రెసు దీనిని ఎదుర్కొనవలసి వుంది. కాంగ్రెసు అధ్యక్షులు ఈ సమస్యగూర్చి శ్రద్ధవహించి ఈభావాలు ప్రజలలో వాటాలోకముందే నిర్మూలించడానికి కృషి చేయగలరని ఆశిస్తున్నాను" అని శ్రీ సంజీవరెడ్డి చెప్పారు. ఈ సందర్భమున ప్రదేశ్ కాంగ్రెసు పూర్తి మద్దతు హామీ ఇచ్చారు.

బాంబే, జూన్ 18: దక్షిణ బియర్న బియస్ పైనిబడిన ఒకటి మున్న కాలుగుపాకారు కాంబోడియాలో ప్రవేశించి పైనికులతో పోరాటం సాగించింది. కాని అనేకమందిని నష్టపడింది. దాదాపు 100 మంది చిక్కిపోయారు.

కాళహస్తిలో కాల్పులు

ఇద్దరికి గాయాలు

హైదరాబాద్ జూన్ 18: కాళహస్తిలో గతరాత్రి డ్రామాచిత్రీకరణపై దొర్లిన వ్యాజ్యానికి దిగిన జనసమూహాన్ని అదుపులోకి తెచ్చేందుకు పోలీసులు కాల్పులు జరిపిన ఫలితంగా ఇద్దరుగాయపడినారు. ఈఇద్దరికీ కాళ్ళపై తుపాకీగుండాలు తగిలాయని వేడిక్కడి పోలీసు హెడ్ క్వార్టర్స్‌కు అందిన సమాచారాన్నిబట్టి తెలుస్తున్నది.

శ్రీ భాగధోమణం, ఆయన బృందం వారు కాళహస్తిలో డ్రామా వేశారని, సుమారు 8 వేలమంది డ్రామా జరుగుతున్న థియేటర్లోకి జొరబడ ప్రయత్నించి, దరిమిలా రాళ్లు రువ్వి ఒకగుడెసు నిప్పంటించారని, థియేటర్‌కు కూడా నిప్పు అంటించ ప్రయత్నించారని తెలుస్తోంది.

జనసమూహం రాళ్లు రువ్విన ఫలితంగా డ్యూటీలోవున్న పోలీసులు, డ్రామా చూడవచ్చిన ప్రేక్షకులు గాయపడ్డారు. పెచ్చుమీరిన ఈజనసమూహాన్ని అదుపులోకి తెచ్చేందుకు పోలీసులు కాల్పులు జరుపవలసి వచ్చిందని తెలుస్తోంది.

9 మంది పంచాయతీ అధ్యక్షుల తొలగింపు

డిప్యూటీకమిషనర్ చర్చ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 18: కాకినాడలోని పంచాయతీ రాజ్యడిప్యూటీ కమిషనరు ఈ దిగువ పేర్కొన్న 9 మంది పంచాయతీఅధ్యక్షులను ఈనెల 28 వ తేదీనుంచీ ఆ పదవులనుంచి తొలగిస్తూ ఉత్తరువు చేశారు.

విశాఖపట్నం జిల్లా

(1) శృంగవరపుకోట తాలూకా భీమసింగి పంచాయతీ అధ్యక్షుడు శ్రీ బి. జనిగిరి సన్యాసి అప్పదు.

(2) భీమునిపట్నం తాలూకా గెడ్డిపల్లి అగ్రహారం పంచాయతీ అధ్యక్షుడు శ్రీ కె. పాపయ్య.

పశ్చిమగోదావరిజిల్లా

(3) ఏలూరు తాలూకా దొరసానిపాడు పంచాయతీ అధ్యక్షుడు శ్రీ కొడుపాక కొండయాచార్యులు.

(4) కొవ్వూరు తాలూకా పందలపర్రు పంచాయతీ అధ్యక్షుడు శ్రీ మద్దూరి పరదేశి.

కృష్ణాజిల్లా

(5) బందరు తాలూకా నీలిపూడి పంచాయతీ అధ్యక్షుడు శ్రీ బుద్దన రామలక్ష్మణరావు.

(6) కైకలూరు తాలూకా వైవాకి పంచాయతీ అధ్యక్షుడు లేళ్ల వెంకటేశ్వరరావు.

(7) కైకలూరు తాలూకా కొల్లేటికోట పంచాయతీ అధ్యక్షుడు శ్రీ కేసు తంబోలు.

గుంటూరు జిల్లా

(8) గుంటూరు తాలూకా ఎనమదల పంచాయతీ అధ్యక్షుడు శ్రీ జి. రామయ్య.

(9) పలనాడు తాలూకా పెద్దగ్రహారం పంచాయతీ అధ్యక్షుడు శ్రీ లింగాల వెంకటయ్య.

హైదరాబాదు, జూన్ 14: శ్రీకాకుళముజిల్లా, ఇచ్ఛాపురం తాలూకా కవిటి పంచాయతీ అధ్యక్షుపదవినుండి శ్రీ చెందాడము దశరథరామమూర్తిని జూన్ 21 వ తేదీనుండి తీసివేయాలని కాకినాడ పంచాయతీరాజ్య డిప్యూటీ కమిషనరు ఉత్తర్వు చేశారు.

శ్రీ బి. కె. దుర్గారావును జూన్ 21 నుండి పశ్చిమగోదావరిజిల్లా పోలవరం తాలూకా పరింపూడి పంచాయతీ అధ్యక్షత్వమునుండి తీసివేయాలని కూడ ఆయన ఆదేశించారు.

గజపతినగరం పంచాయతీ అధ్యక్షుపదవినుండి శ్రీ యస్. వి. గంగరాజును చోడవరంతాలూకా, అంకుపాలెం పంచాయతీ అధ్యక్షుపదవినుండి శ్రీ నాగులపల్లి అప్పలనాయుడును తీసివేయాలనికూడా ఉత్తర్వు చేశారు.

బ్యాంకు ట్రిబ్యునల్ అవార్డు

జులై 10 లోగా ప్రచురణ

న్యూఢిల్లీ, జూన్ 19: బ్యాంకు తగాదాలకు సంబంధించిన జాతీయ ట్రిబ్యునల్ తీర్పు జులై 10 లోగా ప్రచురింపబడగలదని కార్మిక శాఖ ఉపమంత్రి శ్రీ జైసుఖ్‌లాల్ హాథీ నేడు రాజ్యసభలో శ్రీ కేశవదేవ్ ప్రశ్నకు సమాధానంగా తెలిపారు. తీర్పు ప్రభుత్వానికి అందిందని, ప్రచురణకు పంపామని చెప్పారు. తీర్పు పరిశీలనలో కలదని శ్రీ భూపేశ్ గుప్తకు తెలియజేశారు.

పాకిస్తానీయులచే అతిక్రమణలు

ప్రధానమంత్రి సమాధానం

న్యూఢిల్లీ, జూన్ 19: భారత్ పాకిస్తాన్ మధ్య సరిహద్దు సాఫీ అయినప్పుడు భారత ప్రాంతములోకి పాకిస్తానీయులదురాక్రమణ, భారతీయుల అపహరణ తగ్గుతుందని ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ నేడు లోక్‌సభలో చెప్పారు.

శ్రీ హేంబారువాపు పరూధాకరు ఇచ్చిన ఇలాంటి సంఘటనలు తరచు జరగడములేదనీ జరిగినవి కూడా వివాదగ్రస్త ప్రాంతాలలో జరిగాయనీ శ్రీ నెహ్రూ అన్నారు.

"వస్తువు ఇవి తక్కువ ఖరీదు పట్టాయి. సరిహద్దులు ఖరారు అయిన కొద్దీ అతిక్రమణలు, అపహరణలు తగ్గుతాయి" అని ప్రధానమంత్రి చెప్పారు.

అంతకుముందు ఉపమంత్రి శ్రీ దినేష్ సింగ్ మే 23, 24 తేదీలలో తూర్పు పాకిస్తాన్ పాయింట్బ్లాంకు ఛిట్పూర్ గ్రామంలో ఆక్రమంగా ప్రవేశించినట్లు భారతీయ పోలీసులు రాగానే వారు తిరోగమించినట్లు శ్రీ భక్తదర్శనకు తెలియజేశారు. ఒక అలరిని ఎత్తుకొనిపోయారని, దరిమిలా భారతీయ పోలీసులు కల్పించుకొన్న మీదట వదిలివేశారని చెప్పారు.

ఉయ్యూరులో అగ్నిప్రమాదం: ఒక స్త్రీ, 40 పశువుల మృతి

కృష్ణాలో నిన్న 11 చోట్ల అగ్నిప్రమాదాలు

(ఆంధ్రపత్రిక విలేఖరి)

విజయవాడ, జూన్ 19: కృష్ణాజిల్లాలో నిన్న మొత్తం 11 చోట్ల అగ్నిప్రమాదాలు సంభవించాయి. ఇక్కడికి 20 మైళ్లలోని ఉయ్యూరులో సంభవించిన అగ్నిప్రమాదంలో ఒకస్త్రీ మరణించినది. 40 పశువులు కాలిపోయాయి. 200 ఇళ్లు, 200 బస్తాల పక్కు దగ్ధమయ్యాయి.

ఉయ్యూరులో సంభవించిన అగ్నిప్రమాదం గంటలకు పోయింత్రం చాలా సేపటికి గాని అర్పబడలేదని తెలిసింది. ఈ ప్రమాదంలో సుమారు రు 1 1/2 లక్షల నష్టం సంభవించి వుంటుందని తెలుస్తున్నది.

విజయవాడ, మచిలీపట్నం, ఆకుగొలను, కైకలూరు: కొలవపాములు, పెందూరు, చేములమర, ఉప్పలపల్లి, పుల్లపాడు గ్రామాలలో నిన్న అగ్నిప్రమాదాలు సంభవించాయి.

విజయవాడ కేదారేశ్వరపేటలో 2 ఇళ్లు కాలిపోయాయి. 2 అగ్నిమాపక దళాలు ఉయ్యూరుకు, ఒకదళం ఆకుగొలనుకు విజయవాడనుంచి పంపారు. అంగాలలోకూడా నిన్న అగ్నిప్రమాదము సంభవించినదని తెలియవచ్చింది.

అత్మహత్యా గావించుకున్నట్లు కూడా వెల్లడించారు.

విదేశీద్రవ్యం కొరత:

భారత్‌కు బ్రిటన్, జర్మనీల ఋణం

న్యూఢిల్లీ, జూన్ 18: విదేశీద్రవ్యం కొంత సమకూర్చడానికి పశ్చిమ జర్మనీనుంచి 10 కోట్ల మార్కుల సమైక్యఋణం స్వీకరించడం గురించి సంప్రతింపులు జరుగుతున్నట్లు తెలిసింది. కాండీర్-మొంగ్లీ సర్వల ఫలితంగా బ్రిటన్‌నుంచికూడా ఇలాగే కొద్దిపాటి ఋణం లభించవచ్చునని భావిస్తున్నారు. ఇది సుమారు 60 లక్షల నుంచి కోటిపౌండ్ల స్టెర్లింగులవరకు వుండవచ్చు.

నేరస్థ పాఠశాలలపై మంత్రివర్గ ప్రతిష్టంభన సమాప్తి

వచ్చేఏడాదినుంచి ప్రయివేటు పాఠశాలల ప్రారంభం

త్రివేండ్రం, జూన్ 18: కేరళ సంకీర్ణ మంత్రివర్గంలో ముఖ్యమంత్రి శ్రీ పట్టంథానుపిళ్ళే, ఇతర కాంగ్రెసు మంత్రులకు - మధ్య ప్రతిష్టంభనను నేడదీసిన పాఠశాలల సమస్య పరిష్కారమయింది.

ఈ పాయంత్రం 2 1/2 గంటలసేపు మంత్రివర్గం సమావేశమయిన తర్వాత కాంగ్రెసు ఉపముఖ్యమంత్రి శ్రీ ఆర్. శంకర్ పత్రికావిలేఖరులతో మాట్లాడుతూ, ప్రయివేటురంగంలో ప్రాథమిక పాఠశాలలను ప్రారంభించేందుకు వెంటనే చర్యలు తీసుకుంటారని, వచ్చే ఆ పాఠశాలలు వచ్చే ఏడాదినుంచి ప్రారంభిస్తారని కాబట్టి ఈ సమస్య ఇంతటితో ముగిసిందని చెప్పవచ్చునని తెలియజేశారు.

ముఖ్యమంత్రి శ్రీ పట్టంథానుపిళ్ళే ప్రైవేటురంగంలో లోయర్ ప్రాథమిక పాఠశాలలను నెలకొల్పడానికి అనుమతించడానికి మంత్రివర్గం నిర్ణయించిందనీ, వచ్చే ఏడాది పని చేయడం ప్రారంభిస్తాయనీ తెలిపారు.

సంకీర్ణ మంత్రివర్గం గడువు పూర్తయ్యేదాకా నిర్విఘ్నంగా రెట్టించే శక్తి సామర్థ్యాలతో పని చేస్తుందనీ, మంత్రివర్గం పడిపోతుందని ఆశలు పెట్టుకున్నవారు నిరాశ చెందవలసిన్దే అని శ్రీ పట్టంథానుపిళ్ళే అన్నారు.

ప్రయివేటు లోయర్ ప్రాథమిక పాఠశాలలను ఈ సంవత్సరం అనుమతించరాదని శ్రీ పట్టంథానుపిళ్ళే తీసుకున్న నిర్ణయం ముఖ్యమంత్రి కాంగ్రెసు మంత్రులకు మధ్య వివాదాన్ని రేకెత్తించింది. మంత్రివర్గం పతనమవుతుందని కూడా ఒకదశలో భావించారు. కాగా వచ్చే కాంగ్రెసు సమావేశమయి పాఠశాలలను ప్రారంభించాలని తీర్మానించింది.

భారతవర్తకసంస్థ యిబెటన్ ఉద్యోగుల అరెస్టు

వీరిలో ముగ్గురు స్త్రీలు: ఒక ఉద్యోగి ఆత్మహత్య: ప్రధాని వివరణ

న్యూఢిల్లీ, జూన్ 19: యూటుంగ్‌లోని భారతీయ వర్తకసంస్థలో పని చేసే 9 మంది టిబెటన్లను చైనా అధికారులు అరెస్టుచేశారని శ్రీమతి లక్ష్మీ మీనన్ నేడు లోక్‌సభలో వెల్లడించారు. ఈసంస్థ ప్రస్తుతం మూసివేయబడివున్నది. ఈ అరెస్టయినవారిలో యూటుంగ్ వద్ద ఉద్యోగం చేసేవారు ఇద్దరు, వారికుటుంబసభ్యులు నలుగురు వున్నారు. అక్కడే ఉద్యోగం చేసిన మరో ఇద్దరి భార్యలు, సిక్కిమ్ మీన్ ఉద్యోగి టిబెటన్ భార్య కూడా వున్నారు. వీరంతా భారత్‌కు పారిపోయి రావాలని ప్రయత్నిస్తూవుండగా జూన్ 4 రాత్రి అరెస్టులు జరిగాయి." అని వివరించారు.

ఆనుబంధ ప్రశ్నలకు శ్రీ నెహ్రూ సమాధానమిస్తూ భారతి కార్యాలయం మూసివేసిన వెంటనే అనేకమంది టిబెటన్ ఉద్యోగులు పత్తా లేకుండా పోయారని చెప్పారు. పైగా వారెక్కడవున్నారో చెప్పమని భారతి ప్రతినిధులను పంచాయిష్ అడిగారని, భారత్‌కు అసలు వారిజాడే తెలియదని అన్నారు. భారత్‌కు పారిపోవాలని ప్రయత్నించారు గనుక వారు అదృష్టవంతులైనట్లు భావించాలన్నారు. వారిలో ఒకరు కమిషనరు ఉత్తర్వు చేశారు.

శ్రీ బి. కె. దుర్గారావును జూన్ 21 నుండి పశ్చిమగోదావరిజిల్లా పోలవరం తాలూకా పరింపూడి పంచాయతీ అధ్యక్షత్వమునుండి తీసివేయాలనికూడ ఆయన ఆదేశించారు.

గజపతినగరం పంచాయతీ అధ్యక్షుపదవినుండి శ్రీ యస్. వి. గంగరాజును చోడవరంతాలూకా, అంకుపాలెం పంచాయతీ అధ్యక్షుపదవినుండి శ్రీ నాగులపల్లి అప్పలనాయుడును తీసివేయాలనికూడా ఉత్తర్వు చేశారు.

లేఖలు

ఉపాధ్యాయుల కోర్సులు

ఆర్యా! బి. యిడి. శిక్షణకు ఉపాధ్యాయుల సౌకర్యార్థం పొడుగోర్సు ప్రారంభింపబడునని పత్రికలలో ప్రకటనలు గావింపబడినవి. కాని పాటశాలలు తెరచే సమయం సమీపించింది. సీట్ కోసం దరఖాస్తులుపెట్టే సమయం దాటిపోతోంది. అయినా వేటివరకూ ఈ విషయమయి విద్యాశాఖాధిపతులు కిమ్మనలేదు. అలాంటి ఈ ప్రకటనలు ఎందుకనో? ఉపాధ్యాయులకొరత లోకంలో ఎంతో వుంది. ఎందరో పట్టభద్రులు ఉపాధ్యాయశిక్షణ పొందుటకు ఎగబడుతున్నారు. అలాంటప్పుడుకూడా సీట్లు లభించడంలేదు. పోనీ ఈ పొడుగు పొడుగోర్సు ఏర్పాటుచేసే ఉపాధ్యాయ పట్టభద్రులకు అందులో సీట్లు లభించనివి రెగ్యులర్ కోర్సులో యువకులయిన పట్టభద్రులకు సీట్లు లభించకలవనుకొంటే ప్రభుత్వం ఏమీ చేయనే లేదీ విషయంలో.

ఉపాధ్యాయవత్సరంలో శ్రద్ధతగ్గి ఉపాధ్యాయ శిక్షణకేంద్రాలు తెరవబడతాయని ఆమధ్య ముఖ్యమంత్రి ప్రకటన కొద్ద పుత్సాహాన్ని కల్గించింది. కాని చేటివరకు కార్యరూపం దాల్చలేదు. అలాంటి ప్రకటనల ప్రయోజనం ఏంగనుక?

కాబట్టి పత్రికలే ఉపాధ్యాయ పట్టభద్రులకు పొడుగోర్సు ఏర్పరచడం, క్రొత్త ఉపాధ్యాయ శిక్షణకేంద్రాలు వెంటనే తెరవడం, ఉన్న ఉపాధ్యాయ శిక్షణకేంద్రాలలో సీట్ల సంఖ్య హెచ్చించడంద్వారా ఎల్లరకు ఉపాధ్యాయ శిక్షణపొందే అవకాశం ప్రభుత్వం కల్గిస్తుందని ఆశిస్తాను.

కె. వసంత సుబ్బారావు
(గాంధీతత్త్వ ప్రచారకేంద్రం
విశాఖపట్నం)

* * *

సమితుల ఉపాధ్యాయుల జీతాలు

ఆర్యా, గిద్దలూరు పంచాయితీసమితి ప్రాంతంలోని ప్రాథమిక ఉపాధ్యాయులకు జనవరినుండి ఇంతవరకు జీతాలు ఇవ్వలేదు. ఉపాధ్యాయులు కష్టాలు మూటి సమితి ప్రత్యేకనిధి నుండి దాదాపు రు 76 వేలు జనవరినుండి మార్చివరకు జీతాలు ఇచ్చినాము.

తర్వాత ఈ సంగతి ప్రభుత్వానికి తెలిపి, గుర్తులుతు ధనాన్ని మామూలుగానే చేటాయించాలని కోరగా రు 24 వేలు మాత్రమే మంజూరుచేసినారు. దీనివల్ల సమితి ప్రాంతంలో ప్రాథమిక ఉపాధ్యాయులు జీతాలు రానందున చాలా కష్టపడుతున్నారు.

పి. వి. నారాయణరెడ్డి,
(గిద్దలూరు సమితి అధ్యక్షులు)
(కర్నూలు)

* * *

మండలిలో పంచాయతీ అధ్యక్షుల ప్రాతినిధ్యం

ఆర్యా, ఆంధ్రప్రదేశ్‌లోని రెండవ శ్రేణికి చెందిన పంచాయితీ అధ్యక్షులకు శాసన పరిషత్తు సభ్యుల ఎన్నికలలో ఓటు అధికారం ఇవ్వబడినట్లయితే, మొదటి శ్రేణి పంచాయితీల సభ్యులకు ఓటు అధికారమివ్వనందు సబబుకాగలదు.

—ఎస్. పురుషోత్తం,
(కర్నూలుజిల్లా పంచాయతీసమితి
అధ్యక్షుల సంఘ ప్రధాన కార్యదర్శి)

* * *

టెలిగ్రాములకు కవర్లు లేకుండా డెలివరీ

ఆర్యా, టెలిగ్రాములు అత్యవసరమైనవిగాను, రహస్యమైనవిగాను అయివుండుటవల్ల, అవి కవర్లలో పెట్టకుండా డెలివరీ ఇస్తున్నారు. ఇది ప్రజాపయోగమునకు, వాణిజ్యాభివృద్ధికి పెద్దదెబ్బ. ప్రభుత్వానికి కవర్లు కొరత ఏర్పడినందుచేత చాలా శోచనీయము. టెలిగ్రాములు కవర్లలో పెట్టకుండా డెలివరీ యిచ్చుటవల్ల, టెలిగ్రాములలోని విషయాల విలువ, రహస్యము బయటపడుచూయున్నవి. వాటి విలువ పూర్తిగా భంగము వాటిల్లుచున్నది. అందులో ప్రత్యేకించి కర్షక, వాణిజ్యాగులకు సంబంధించిన టెలిగ్రాములలోని విషయాలు బయటపడి, అనేక చిక్కులకు, పోటీలకు దారితీయుచున్నవి. ఇందువల్ల వ్యాపార గౌరవ ప్రతిష్ఠలకే నష్టం సంభవిస్తూవుంది. ఈ విషయాలను గురించి అనేకసార్లు తంతి శాఖాధికారులకు మనవి చేశాము. కాని శలితం న్యూనం గనుక యిప్పటికైనా ప్రభుత్వం వారు ప్రజాహితములను గుర్తించి, యికముందు టెలిగ్రాములను కవర్లలో పెట్టి, అంటించి, డెలివరీ యిస్తూంచే ఏర్పాట్లు చేయించవలసినదిగా కోరుచున్నాము.

భాస్కరుని వరసింహం పు,
(సెక్రటరీ, ది విజయవాడ (గ్రేయిన్ మర్చెంట్సు అసోసియేషన్.)

* * *

డొక్కలవాగు స్కీము

ఆర్యా, నెల్లూరుజిల్లా పెరికండ్ల పంచాయతీ సమితి ఏరియాయందు మా గ్రామము తిలమానికమైనది. పి. డబ్ల్యు. డి. చెరువునుకట్టి మూడువేల ఎకరాలకు నీళ్ళు పెట్టుకొంటిగ్గ గ్రామ మిదియే. ఈ చెరువులోనికి జమీందారీహయాములో డొక్కలవాగునుండి ఒక కాల్వ త్రవ్వి వుపయోగిస్తున్నది. అది పరిశుభ్రత కెంతో నిరుపయోగముగ నున్నది. చెరువులో ఇప్పుడున్న పరిస్థితులలో మూడు సంవత్సరములకొక పర్యాయమైన నిండుట లేదు. డొక్కలవాగువల్ల ప్రతి సంవత్సరము నాలుగు మూర్లు వెల్లువ వచ్చుటం, ఈ డొక్కలవాగువలన అనేకట్ట కట్టి చెడిపోయిన కాల్వను బాగు చేయించవలసినదిగా, గ్రామస్థులు ఆందోళన చేస్తున్నారు.

—జానపాటి నారాయణస్వామి,
(పంచాయితీ అధ్యక్షుడు,
చందపేఖరపురం)

* * *

చింతలపూడి సొసైటీ ఎరువుల కోటా

ఆర్యా, గత రెండు సంవత్సరములనుండి చక్కగా పనిచేస్తున్న చింతలపూడి సొసైటీకి ఈ సంవత్సరమునకు ఎరువులకోటాను రద్దుచేసినట్లు తెలుస్తున్నది. ఇది చాలా అన్యాయము. పట్చలాడిపర్రు బాన్‌బాట్లు రేపిరాలలో, గుంటూరు జిల్లాలో ఈ ఒక్క సొసైటి కోటా రద్దుచేయడం మరీ అన్యాయము. 1600 ఎకరాల పొగాకు తోటలు గ్రామరైతులు మరొక గ్రామానికిపోయి ఎరువులు తెచ్చుకోవడం కాస్త కష్టనష్టములతో కూడుకొన్నపని. సందిలాదీ అమాయక ర

తూర్పు, ఉత్తర సరిహద్దు పునర్నిర్ణయం అనవసరం

బర్మాతో సంధి సాక్షిగా లేని తగాదాను చైనా నృపిస్తోందని భారత్ స్పష్టీకరణ

న్యూఢిల్లీ, జూన్ 19:

భారత్ ఉత్తర, తూర్పు సరిహద్దు సంప్రదాయసిద్ధంగా సువిదితమైనది; స్పష్టంగా గుర్తించబడినది. మళ్ళీ నిర్ణయించవలసిన అవసరం ఏమాత్రం లేదని భారత ప్రభుత్వం చైనాకు స్పష్టపరచింది.

చైనా ప్రభుత్వం చర్రితాధారమే లేని, తెలియచ్చివచ్చిన అభిప్రాయాన్ని అవలంబిస్తూ, భారత తూర్పు, ఉత్తర సరిహద్దు ప్రాంతంలోలేని వివాదాన్ని లేవదీసేందుకు చైనా-బర్మా సరిహద్దు ఒప్పందంలో కలిసి అవకాశాన్ని వినియోగించుకో చూస్తున్నదని, ఆ ప్రాంతంలో భారత-చైనా సరిహద్దు బాగా నిర్ణయించబడినదేనని భారతప్రభుత్వం చైనా ప్రభుత్వానికి పంపిన పత్రంలో పేర్కొన్నది.

భారత చైనాసరిహద్దు విషయమై ఉభయప్రభుత్వాల మధ్య యిటీవల నడిచిన ఉత్తరప్రత్యుత్తరాలను విదేశవ్యవహారాలశాఖ సహాయమంత్రి శ్రీమతి లక్ష్మీమీనన్ నేడు లోక్ సభ ముందుంచారు. 1962 మే 10 వ తేదీనుండి జూన్ 6 వ తేదీవరకు భారత-చైనా మధ్యజరిగిన యీ ఉత్తర ప్రత్యుత్తరాల మూలంగా పై విషయం తెల్లడయినది.

1962 మే 31 వ తేదీన పంపిన పత్రంలో భారత ప్రభుత్వం యిలా పేర్కొన్నది:

"చైనా, బర్మా, భారత్ సరిహద్దులు కలిసేచోట భారత-చైనా సరిహద్దు ఖరారుగా పరిష్కారం కాలేదని, చైనా-బర్మా సరిహద్దు ఒప్పందంలోగాని, అందుకు సంబంధించిన సరిహద్దు పటాల్లోగాని డీఫో కనుమ పరిహద్దు పళ్ళిమాంతంగా చూపెట్టబడలేదని చైనా ప్రభుత్వం హద్దూపదూ లేకుండా వాదిస్తుండటము చాలా విచిత్రంగావుంది. ఈవాదం చైనా-బర్మా సరిహద్దు ఒప్పందంలోని ప్రబలసాక్ష్యానికి విరుద్ధము. అంతేకాకుండా బర్మా-చైనాలమధ్యగల సరిహద్దు సంతతి నీ చూపించేపటము అనే స్పష్టమైన హామీతో సరిహద్దు ఒప్పందానికి జతపరిచిన మొట్టమొదటి సరిహద్దు చిత్రపటానికి విరుద్ధము.

చైనా ప్రభుత్వం అవలంబిస్తున్న యీ ఆదరితాత్మికమైన, యిష్టమొచ్చిన వైఖరిని అంగీకరించజాలమని భారత ప్రభుత్వం స్పష్టపరచదలచింది."

ఏకలిపి అవశ్యకత

సమైక్యతకు తోడ్పడగలదని శ్రీ పి. వి. జి. రాజు సూచన

హైదరాబాద్, జూన్ 16: విద్యామంత్రి శ్రీ పి. వి. జి. రాజు హిందీ ప్రచారాభి స్నాతకోత్సవమునకు అధ్యక్షతవహించారు. దేశములోని వివిధ భాషలకు ఏకలిపి ఏర్పడితే ప్రజలలో పృథక్ భావము తొలగి జాతీయ సమైక్యతకు తోడ్పడుతుందన్నారు.

"అనేకదేశాలు తమ భాషలకు కొత్త లిపులను రూపొందించుకున్నాయి. చైనా, టర్కీ దేశాలు పాత లిపితోపాటు తమ భాషలకు రోమన్ లిపికూడా అనుసరిస్తున్నాయి. లిపి సంస్కరణ ఏ దైనా ప్రజల సమ్మతితో జరుగవలసివుంది. బలవంతముగా అమలుజరుపదలిస్తే ప్రజలనుండి ప్రతిఘటన వస్తుంది.

దేశములో హిందీ లేదా హిందూస్థానీలకు ప్రాధాన్యము తిప్పగు. వెంటనే హిందీ అధికారభాష కావాలనటం మంచిదికాదు." అని విద్యామంత్రి అన్నారు.

గవర్నర్ శ్రీ ధీమసేన్ సచార్ స్నాతకోపన్యాసములో ఇలా చెప్పారు "హిందీ శీఘ్రంగా బహుప్రచారములోకి రావాలంటే హిందీ మామూలు జనము, హిందీరాష్ట్రాంతి జనము వాడేమాటలను ఇముడ్చుకోవాలి. మహాత్మాగాంధీ మాట్లాడిన హిందీ అందరికీ అర్థమయ్యేది. అందువలన ప్రజాదరము పొందింది."

హిందీయేతర ప్రాంతముల పండితులు ఆమోదించిన మాటలను స్వీకరించి హిందీభాష సుసంపన్నము గావాలని గవర్నరు చెప్పారు.

260 మంది అభ్యర్థులు డిగ్రీలు తీసుకున్నారు: హిందీభూషణ్ పరీక్షలలో ప్రతిభావంతులుగా ప్యాసయిన ఇద్దరు అభ్యర్థులకు బంగారు పతకములు బహూకరించబడినవి.

చైనా, పాకిస్తాన్లతో భారత విధానం

జనసంఘ్ వాదుల నిరసన ప్రదర్శన

న్యూఢిల్లీ, జూన్ 18: చైనా, పాకిస్తాన్ దేశాలపట్ల భారత ప్రభుత్వ విధానాన్ని నిరసిస్తూ 1000 మంది జనసంఘ్ వాదులు పార్లమెంటు భవనం ఎదుట ప్రదర్శన జరిపారు.

"చైనాతో దౌత్యసంబంధాలు తెంచుకోవాలి" "చైనా పంచశీల పరిరక్షించండి" మొదలైన నినాదాలతో జనసంఘ నాయకులు నినదిస్తూ వారు పురవీధులు గుండా పూరేగారు.

పూరేగింపు పార్లమెంటు భవనం వద్దకు రాగానే పోలీసులు నిరాడంబరం తెలుపులను మూసివేశారు.

ప్రదర్శనకారులు పార్లమెంటు సభ్యులకు ఒకవిజ్ఞప్తి పత్రం సమర్పించారు. భారత్-చైనా సమస్యను ప్రధాని కేవలం సరిహద్దు వివాదంగా మాట్లాడుతున్నారని పాకిస్తాన్ తూర్పు భాగంనుండి కూడా హిందువులను పారద్రోలాలని చూస్తున్నదని ఆ సమస్యయే కాక హిందువులకు గౌరవప్రదమైన జీవిత స్థితిగతులు కల్పించే విధి భారత ప్రభుత్వంపై వున్నదని విజ్ఞప్తిపత్రం పేర్కొన్నది.

శ్రీ అటల్ బిహారీవాజ్ పాయ్, శ్రీ ఉమాశంకర్ త్రివేది, పత్రికాధ్యక్షులు శ్రీ దయాబాయ్ పటేల్ తో సహా పార్లమెంటు జనసంఘ్ సభ్యులు ప్రదర్శనకారుల మధ్యనించి మాట్లాడారు. విజ్ఞప్తి పత్రంలోని అంశాలను గూర్చి పార్లమెంటులో ప్రశ్నిస్తామని వారు హామీ నిచ్చారు.

డాక్టర్ అబ్దుర్ రహమాన్ ఖాన్ మృతి

విశ్వవిద్యాలయ కళాశాలల సంతాపం

హైదరాబాద్ జూన్ 16: అతి బుధవారం చనిపోయిన ఆర్థికశాస్త్ర కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అబ్దుర్ రహమాన్ ఖాన్ మృతికి సంతాప సూచకముగా ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆవరణలోని కళాశాలలను నిన్న మూసివేశారు.

ఉపాధ్యాయులు, సిబ్బంది డాక్టర్ అబ్దుల్ ఖాదరీ అధ్యక్షతన సమావేశమై సంతాప తీర్మానము చేశారు. ప్రొఫెసర్లు డాక్టర్ ఆర్. సత్యనారాయణ, డాక్టర్ బహదుద్దీన్ మాట్లాడారు.

భారత ఎగుమతుల రక్షణకు శాయశక్తులా బిటన్ తోడ్పాటు

శ్రీ శాండీస్ హామీ: తాత్కాలిక దీర్ఘకాలిక ఆర్థిక సహాయం విషయమై మొరార్జీతో చర్చలు

న్యూఢిల్లీ, జూన్ 19

బ్రిటిష్ కామన్ వెల్త్ కార్యదర్శి శ్రీ డంకన్ శాండీస్, ఆర్థిక మంత్రి శ్రీ మొరార్జీ దేశాయి భారత దేశానికి బ్రిటిష్ ఆర్థిక సహాయ కార్యక్రమమును, భారత దేశ దీర్ఘకాలిక, స్వల్పకాల పెట్టుబడి అవసరాలను సమీక్షించినట్లు సంప్రదింపులు సమాప్తమైన అనంతరం నేడు ఇక్కడ జారీచేసిన సమష్టి ప్రకటనద్వారా తెలుస్తున్నది.

సమష్టి ప్రకటన ఇలావుంది బ్రిటిష్ కామన్ వెల్త్ కార్యదర్శి శ్రీ డంకన్ శాండీస్ భారత ఆర్థిక మంత్రి శ్రీ మొరార్జీ దేశాయి భారత్ బ్రిటన్ కు సంబంధించిన ఉపయుక్త మైన అనేక ఆర్థిక, దివ్య సంబంధమైన విషయాలను చర్చించారు.

మంత్రులు ఇద్దరు భారత్ కు బ్రిటిష్ ఆర్థిక సహాయ కార్యక్రమమును, భారత దేశ దీర్ఘకాల, స్వల్పకాల పెటుబడి అవసరాలను చర్చించారు.

ప్రపంచంలో జరిగిన సమష్టి విపణి సంప్రదింపుల పురోగతిని శ్రీ శాండీస్ వివరించారు. భారతదేశ వాణిజ్య రక్షణలకు సంబంధించి ఈ సంప్రదింపులలో అనుసరించిన తీరు మార్గముకై ఇరువురుల అభిప్రాయాలను తెలుసుకొనుట జరిగింది.

వచ్చేనెల లండన్ వెళ్లినప్పుడు శ్రీ మొరార్జీ దేశాయి ఈ సమస్యపై బ్రిటిష్ మంత్రులతో చర్చలు కొనసాగిస్తారు.

శాండీస్ హామీ

బ్రిటిష్ కామన్ వెల్త్ కార్యదర్శి శ్రీ డంకన్ శాండీస్ చేసిన ఇక్కడి భారతదేశ వాణిజ్య అవసరాలను తమ దేశము కనిపెట్టి వుందనీ, అంతేగాక భారత ఎగుమతులకు సాధ్యమైనంత రక్షణ సమకూర్చుటయేగాక, మీ ప్రభుత్వముతో, బ్రసెల్స్ లోని మీ ప్రతినిధితో సన్నిహిత సంబంధము కలిగి వుంటుందని చెప్పారు.

పాకిస్తాన్ కు జరిగేముంగు పత్రికా ప్రతినిధులసమావేశములో శ్రీ డంకన్ శాండీస్ ఇలా చెప్పారు: "ఎవరి శ్రేయస్సు కోసము రాయబారాలు జరుపున్నామో ఇతర కామన్ వెల్త్ దేశాలలోని మహాభాగస్వాముల పట్ల శ్రద్ధతీసుకుని బ్రిటన్ లో మేము గుర్తించాము. వివిధ ప్రతిపాదనల సంబంధమున కామన్ వెల్త్ భాగస్వాముల శ్రేయస్సును దృష్టిలో వుంచుకొని స్వీయ సమస్యలకు శ్రద్ధతితో పరిశీలించగలమని హామీ ఇస్తున్నాను. స్వంత యోగక్షేమాన్ని పాటించుకు సేందుకు స్వంత యోగక్షేమాన్ని త్యాగము చేయడము తేలికగాని ఇతరుల యోగక్షేమాలను త్యాగము చేయడము సాధ్యము కాదు. ముఖ్యముగా సంప్రదింపులలో పాలొన కుండా వుంటున్నవారి విషయంలో ఇది మరీ యథార్థము.

శ్రీ మొరార్జీ దేశాయితో మనం ఇంకా ఇతర మంత్రులతో సంప్రదించిన పమాలో చర్చలు సూర్తి మాట్లాడుతూ అవి వుత్సాహవంతముగాను ప్రయోజన కారిగాను జరిగాయి. భారతదేశపు వర్తక వ్యాపార సంరక్షణ విషయంలో బ్రిటన్, భారత దేశముల అభిప్రాయములకు ఎటువంటి తేడాలేదు. ఆ వ్యాపారాలు పెరగడానికి మేము సాధ్యమైన దంతా చేయగలము.

అయితే సమష్టి విపణి దృష్ట్యా ఈ వ్యాపారము ఎట్లా అభివృద్ధిపొందాలన్నదే ఇప్పటి సమస్య. ఎందుచేతనగా సమష్టి విపణిలో, వ్యాపారము అంతా స్వేచ్ఛాపద్ధతిని నడుస్తున్నది. ప్రస్తుతపు ఏర్పాట్లలో మార్పులు తప్పవని అంతా అంగీకరిస్తున్నారు. అయితే పద్ధతులు కూడా కూడుగా యాంటే మారవు. అనగా భారతదేశము వ్యాపార ప్రయోజనములను రక్షించడానికి సంతృప్తికరమైన మార్గాంతరము లేదని అర్థము కాదు. నేను భారతదేశములో హృదయపూర్వకులవారిని కూడా కలుసుకొని మాట్లాడాను. అవి కూడా ప్రయోజనకారిగా వున్నాయి. బ్రసెల్స్ లో ఈవారి జరిగే మంత్రులు విధంగావుండాలో భారత ప్రభుత్వముతో ఆలోచించాను. బ్రసెల్స్ మంత్రులకు మా రాయబారిగా శ్రీ ఎడ్వర్డ్ హీత్ పోతున్నారు. ఆయనతో ఈ అన్నిసంగతులు మాట్లాడుతాను.

సమష్టి విపణిగురించిన మంత్రులు విధంగా వడుగుస్తున్నారో కొంతవరకు భారతప్రభుత్వానికి వివరించాను సమష్టి విపణిలోని వారు భారతప్రభుత్వ ప్రతిపాదనలనుగురించి ఏమనుకుంటున్నారో, మా మనస్సులలోవున్న లక్ష్యాన్ని సాధించాలంటే ఏ ప్రతిపాదనలు చేస్తే బాగుంటుందని మేము అనుకున్నామో కూడా వివరించాము."

భారతప్రభుత్వముతో తాము జరిపిన మంతనముల వివరములను బయటపెట్టడానికి శ్రీ శాండీస్ నిరాకరించారు. అటా బయటకు చెప్పినట్లయితే బ్రసెల్స్ మంత్రులు దెబ్బతినగల అవకాశముంటుందన్నారు.

"ఇప్పుడు జరుగుతున్న మంతనాల వల్ల భారతప్రభుత్వముయొక్క అభిప్రాయాలేమిటో స్పష్టంగా తెలిసాయి. అంతేగాక ఏవే అంశములకు ప్రాధాన్యము ఇస్తున్నారో కూడా బాగా అవగతమైంది" అని అన్నారు.

సమష్టి విపణిలో బ్రిటన్ ప్రవేశించడము కామన్ వెల్త్ సంబంధాలు బలహీనమవుతున్నాయని శ్రీ నెహ్రూగారి వల్లడించిన అభిప్రాయములో తాము ఏకీభవించలేనని శ్రీ శాండీస్ చెప్పారు.

"బ్రిటన్, సమష్టి విపణిలో చేరడమువల్ల అవిపణి దేశాలకు గాక బ్రిటన్ యొక్కగాక కామన్ వెల్త్ రాజ్యాల రాజకీయ విధాధార ప్రయోజనాన్ని తెచ్చిపెట్టగలదు. మరి ఈ సమష్టి విపణి తాలూకు దేశాలలో 25 కోట్లమంది జనము నివసిస్తున్నారు. రష్యా జనాభా, అమెరికా జనాభా కన్న ఇది గొప్పది. అట్టివారిపై మా ఆలోచనా ప్రభావము చెల్లడము అల్పమైన విషయం కాదని" అన్నారు.

భారతదేశపు విదేశీయల స్థితిగతులను గురించి ప్రశ్నకు సమాధానముగా ఈ విషయమై శ్రీ మొరార్జీ దేశాయితో ప్రాథమిక సమాలోచనలు జరిపామని, శ్రీ దేశాయి జులైలో లండన్ కు వచ్చినప్పుడు బ్రిటన్ ఖజానామంత్రితో మంతనాలను కొనసాగిస్తారని శ్రీ శాండీస్ చెప్పారు.

రైతువర్గాన్నే తుడిచి పెట్టగల బిల్లు

భూమిశిస్తు రెట్టింపుకు ఐక్యప్రతిఘటన: స్వతంత్ర పార్టీ కార్యదర్శి విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 18: భూమిశిస్తును రెట్టింపుచేయాలనే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయం, అనుచితమైనదనీ, ప్రజాక్షేమాన్ని కాంక్షించే ఏ ప్రజాస్వామిక ప్రభుత్వం కూడా అలాంటి నిర్ణయం తీసుకోదనీ, ఆంధ్రప్రదేశ్ స్వతంత్రపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ టి. కృష్ణమ్మ నేడొక ప్రకటన చేశారు.

ఇప్పుడిక ఎన్నికలు పూర్తి అయినవి కాబట్టి, మూడవ ప్రణాళికకు డబ్బు సేకరించాలనే తమ ఆదుర్దాలో కాంగ్రెస్ ప్రభుత్వాలు అలాంటి దర్యాలు ఎన్నైనా తీసుకోటానికి వెనుకాడవని అయిన పేర్కొన్నారు. ప్రభుత్వం చేస్తున్న ఆలోచనలు ఎంతటి విపత్కరమైనవీ ప్రజలు యిప్పుడైనా గ్రహించగలరన్నారు.

ప్రస్తుతచర్య ఒక్క రైతులకే కాకుండా రాష్ట్రక్షేమాన్ని కాంక్షించేవారందరినీ నిజంగా ఎంతో కలవరపరుస్తున్నదని స్వతంత్రపార్టీ కార్యదర్శి తెలియజేశారు. ఈ నిర్ణయం రైతువర్గాన్నే తుడిచిపెట్టి వేయగలదన్నారు. కొత్తగా వ్యవసాయం చేయదలచేవారి వందరినీ యిది నిరుత్సాహపరుస్తుందనీ, రాష్ట్రక్షేమాన్ని కోరే రైతులు తిదితర వరలవారందరూ ప్రభుత్వం, యీ బిల్లును ఉపసంహరించుకునేటట్లు ఐక్యంగా ప్రతిఘటించాలని శ్రీ కృష్ణమ్మ విజ్ఞప్తి చేశారు.

"మిగ" జెట్ విమానాలు కొనే ముందు బ్రిటన్ తో చర్చలు

మలేరియా నిర్మూలనలో మదాస్ ముందంజ

ఆరోగ్య శాఖామంత్రి ప్రకటన

మధురై, జూన్ 17: ఆరోగ్యశాఖ మంత్రి శ్రీమతి జ్యోతి వెంకటాచలం నేడు మలేరియా నిర్మూలన కార్యక్రమం అమలులో మద్రాస్ రాష్ట్రమే అన్నిటికంటే ముందు వుందని చెప్పారు.

మధురై, రామనాథపురం జిల్లాలలో మలేరియా నిర్మూలనకు తాము ప్రభుత్వము కృషి చేస్తున్నట్లు తెలియజేశారు.

గృహనిర్మాణ పథకము రాష్ట్రం అంతటా అమలు జరిగినప్పుడు మురికివాడల నిర్మూలనకు తోడ్పడగలదన్నారు. నీటి పరిఘరా డ్రెయినేజి విషయంలో మధురకు ప్రాధాన్యము ఇవ్వబడుతుందని అన్నారు.

తుది నిర్ణయం చేయగలది భారతదేశం మాత్రమేనని శాండీస్ ప్రకటన

న్యూఢిల్లీ జూన్ 19. విమానాలు, తదితర ఆయుధాలు ఎక్కడ కొనగోలు చేయాలో తేల్చుకోవలసింది ఒక్క భారతదేశమేనని బ్రిటిష్ కామన్ వెల్త్ శాఖ మంత్రి శ్రీ డంకన్ శాండీస్ నేడు విలేకరుల గోష్ఠిలో తెలిపారు. తీవ్రతరమైన ప్రకటనను వెలువరుస్తూ అయితే రేపటి నుండి యుద్ధవిమానాలు కొనవలసిన నిర్ణయం చేసేముందు బ్రిటన్ సంప్రదించడానికి భారత్ ఉద్దేశిస్తున్నదని" పేర్కొన్నారు.

"క్రితం నెలలో నేను చర్చించాను. దాన్నిబట్టి యుద్ధవిమానాలు కొనవలసివస్తే, సంప్రదాయాన్ని బట్టి బ్రిటన్ తో చర్చించాలని భారతదేశం పురస్కరిస్తున్నట్లు గా వాళ్ళు విశ్వాసంకలిగింది. పట్టే చర్యలకు సిద్ధమేనని నేను చెప్పాను. తమకు స్వప్రయోజనమైన ప్రతివాదనలు చేసేముందు ఈ చర్చలలోపం మనం ఎదురుగా రావాలి."

ప్రకటన చదివినాక శ్రీ శాండీస్ "మిగ" గురించి తాము జరిపిన చర్చలపై ఏ ప్రశ్నకూ తాము అనుమతించమని విలేకరులకు స్పష్టంచేశారు.

తెలిపారు.

"ఆయుధాల పరిస్థితిగురించి నన్నులు పూర్తి యేవాకు వాటిగురించిన వివరాలు బయట పెట్టకుండా ఉండటం ప్రయత్నాలు అనుసరించే సంప్రదాయం. ఆ విధమైన సంప్రదాయాలు బ్రిటన్ భారతదేశానికి వైమానికమంత్రి పరిశీలనకు పంపినవి. కనుక క్రొత్తగా విమానాలు కొనవలసివుంటే ఉభయులూ సంప్రదించి కోవడం అలవాటుగావస్తున్నది."

"క్రితం నెలలో నేను చర్చించాను. దాన్నిబట్టి యుద్ధవిమానాలు కొనవలసివస్తే, సంప్రదాయాన్ని బట్టి బ్రిటన్ తో చర్చించాలని భారతదేశం పురస్కరిస్తున్నట్లు గా వాళ్ళు విశ్వాసంకలిగింది. పట్టే చర్యలకు సిద్ధమేనని నేను చెప్పాను. తమకు స్వప్రయోజనమైన ప్రతివాదనలు చేసేముందు ఈ చర్చలలోపం మనం ఎదురుగా రావాలి."

ప్రకటన చదివినాక శ్రీ శాండీస్ "మిగ" గురించి తాము జరిపిన చర్చలపై ఏ ప్రశ్నకూ తాము అనుమతించమని విలేకరులకు స్పష్టంచేశారు.

స్వాతంత్ర్యానికై పాక్ ప్రజల ఆక్రందన

కరాచీ సభలో నినాదాలు, తీర్మానాలు

కరాచీ, జూన్ 18: పైనికశాసనం రద్దుకోరుతూ మొదటిసారిగా గతరాత్రి లాహోర్ లో జరిగిన బహిరంగసభలో స్వాతంత్ర్యత్వం నశించాలి - మాకు సంపూర్ణ ప్రజాస్వామ్యం కావాలి అనే నినాదాలు ప్రతిధ్వనించాయి. 50 వేలమంది హాజరయిన ఈ బహిరంగ సభలో వివిధపక్షాలకు చెందిన మాజీ రాజకీయ కర్తలు ప్రసంగించారు.

పైనికశాసనం, భద్రతాశాసనం అనుసరించి అరెస్టయినవారి వందరినీ విడుదలచేయాలని, రాజకీయపక్షాలను నిర్బంధ నివ్వాలని, పౌరహక్కులు, ప్రజాస్వామ్యం పూర్తిగా పునరుద్ధరించాలని కోరుతూ తీర్మానాలు చేశారు. వక్తలంతా ప్రతిపక్షిక ప్రజాస్వామ్య పద్ధతిని నిరసించారు.

ఇజారా భూముల అక్రమపటాల రద్దు

హైకోర్టులో రిట్ దాఖలు

హైదరాబాద్, జూన్ 16: ఆంధ్రప్రదేశ్ (తెలంగాణా ప్రాంత) ఇజారా కౌలుభూముల అక్రమపటాల రద్దు, 1961 వ సంవత్సరపు 86 వ నంబరు మినహాయింపు పన్ను చట్టములు చెల్లవని, రాల్యాంగ విరుద్ధమనీ అబుల్ ఫజల్ మరికొందరు ఇజారాదారు కలిసి హైకోర్టులో రిట్ దాఖలుచేశారు.

ఈ కేసును రాష్ట్రపతి ఆమోదము పొందింది.

మినహాయింపు పన్ను పౌకర్యమును రద్దుచేసే అధికారము రాష్ట్రానికి లేదని అర్జీదారులు వాదించారు.

వ్యాయమూర్తి రిట్ దరఖాస్తును స్వీకరించి సే అర్జీ సందర్భమున ప్రభుత్వానికి నోటీసు జారీచేశారు. సే క్షిప్తపన్ నిన్న వ్యా॥ శేషాచలపతి ముందు పరిశీలనకు వచ్చింది. ప్రతివాదము దాఖలుచేయుటకు గవర్నమెంటు ప్లీడరు వారంగోజులు వ్యవధికోరినందున కేసు వాయిదాపడింది.

గాంధేయ మార్గాన భారత్ పురోగమనం

ఢిల్లీ మహాసభలో విదేశీ ప్రతినిధుల జోహార్లు

న్యూఢిల్లీ, జూన్ 19: ఇక్కడి అణ్వస్త్ర వ్యతిరేక మహాసభ పందిరిలో నిన్న జరిగిన బహిరంగ సమావేశంలో విదేశీ ప్రతినిధులు గాంధీజీచూపిన శాంతిమార్గంలో పురోగమిస్తున్న భారత్ కు జోహార్లు అర్పించారు.

శాంతి ఉద్యమానికి న్యూఢిల్లీ మహాసభ నవజీవన మిస్తుందనే ఆశాభావాన్ని శ్రీ కామన్ జంట్లాట్ (లెబనాన్) వ్యక్తపరిచారు.

మహాసభ ఆశయ విజయానికి జపాన్ లోని అనేకవందల జాతీయసంఘాలలో మూడుకోట్లజాలపాటు ప్రార్థనలు జరుగుగలవని జపాన్ ప్రతినిధి శ్రీ పుజిగురుజ వెల్లడించారు.

సోవియెట్ ప్రతినిధి శ్రీ టిమ్ అంతర్జాతీయ యుద్ధప్రమాదంపై సభికారిదృష్టిని మరల్చి సంపూర్ణ సార్వత్రిక నిరాయుధీకరణ ఒక్కటే మానవజాతిని పర్యవసానంనుంచి తప్పించగలదన్నారు.

వివిధదేశాలు తమకు తామే ఆయుధాలు విజర్జించాలనే ప్రతిపాదనపాటికి కాని ఆచరణ సాధ్యమైనదీ, అవసరమైనదీ అవుతుందని శ్రీ ఏ. జె. ముస్టే (అమెరికా) అన్నారు.

రాజకుమారి అమృత్ కౌర్ శ్రీయుతులు శేఖ్ గోవిందదాస్, కె. హనుమంతయ్య, అనూప్ సింగ్, ప్యారీలాల్, మా ఆర్. మల్కాని, శేఖ్ అబదుల్ సింగ్, ఎమ్. ఎస్. ఆనే, కాకాసాహెబ్ కాలేల్కర్, జె. ఎస్. కౌశిక్ కూడా చర్చలలో పాల్గొన్నారు.

కాంబోడియా సరిహద్దు మూత

బాంగ్ కాక్, జూన్ 18: కాంబోడియా-తాయ్ లేండ్ సరిహద్దులోవున్న ప్రియవిహార్ ఆలయం కాంబోడియాకే చెందుతుందని అంతర్జాతీయ న్యాయస్థానం ఇచ్చిన తీర్పుదృష్ట్యా తాయ్ లేండ్ నేడు తివపరిహద్దును మూసివేసింది. సరిహద్దుపొడవునా పోలీసులు భద్రతాచర్యలు తీసుకున్నట్లు అంతర్గతశాఖా మంత్రి జనరల్ ప్రపస్ చరుసరీన్ నేడు విలేఖరులకు తెల్పారు.

అసలు నిరుడే ఈ సరిహద్దునుమూసివేశాము. అయినా బందిపోట్లు, వ్యాపారస్తులు, దొంగరవాణాదారులు దాటుతూనే వున్నారు. ఇప్పుడు మరింత కటిబంధోబస్తు చేశాము.

ఆలయంపై దాడిచేసేందుకు ఎవరు ప్రయత్నించినా కాల్చివేయవలసిందిగా తాయ్ ప్రభుత్వం సరిహద్దులను ఆదేశించిందని మంత్రి చెప్పారు. ఈ ఆలయం వియ్యేళ్ళనాటిది.

అంతర్జాతీయ న్యాయస్థానం తీర్పును తాయ్ లేండ్ ధిక్కరిస్తోందని కాంబోడియా నేడు ఆరోపించింది. తీర్పును అమలుజరిపించేందుకు తమ ప్రభుత్వం వీలయినమార్గాలన్నీ అనుసరించగలదని తెలిపింది.

ఉచితము

75 క్రిస్టిఫర్ కార్డ్స్ గోమ్ముల పూర్తి సీరీసు బదులు [illegible] అందిస్తాము

ఇంతకు ముందెప్పుడూలేని స్వీట్లు రుచికరం ఎంతో ఉల్లాసకరం ఆరోగ్యవంతం

A.1. Fruittee

ఎ. ఐ. ఫ్రూటీ ఆనందకరమైనవి, పుష్టికరమైనవి ఎన్నుకొనుటకు 6 రుచులలోగలవు

Fruittee PINEAPPLE

● పైనాపిల్ ● ఆరెంజ్ ● చెర్రీ ● లోకన్ ● నట్స్ ● మెమన్

అందరికీ అనుకూలమైన ఎందు

A.1. Fruittee ఎ ఒకటి ఫ్రూటీ ని ఎగురు మూడండి

A.1. Fruittee ఎ ఒకటి ఫ్రూటీ లోనే

మీ అభిమాన క్రికెట్ ప్లేయర్స్ కార్టూన్ బొమ్మలు వున్నవి.

కలకత్తా కన్ఫెక్షనరీ వర్క్సు బొంబాయి-16

art-CC-TEL.

భారత సిబ్బందిపై చైనా నిర్బంధాలు

లోక్ సభలో నెహ్రూ వెల్లడి

న్యూఢిల్లీ, జూన్ 19: చైనాలో ముఖ్యంగా టిబెట్ ప్రాంతంలో భారత ప్రతినిధులు, సిబ్బంది, విధించబడిన కఠిన నిర్బంధాలకు బాధ్యత వహించకుండా తిప్పించుకోవాలని చైనా చూస్తున్నదని, యదార్థాలను కప్పి పుచ్చుతున్నదాని ప్రధాని శ్రీ నెహ్రూ నేడు లోక్ సభలో తెలియజేశారు. శ్రీ పి. సి. బారువా ప్రశ్నకు ఇచ్చిన లిఖిత సమాధానంలో ఇలా పేర్కొన్నారు.

"జూన్ 7 తేదీగల చైనా లేఖ ఒకటి ఇటీవలే పెకింగ్ లోని భారత రాయబారికి అందింది. ఇది భారత ఫిర్యాదుకు సమాధానం అయితే ఇది ఇంకా ఇక్కడకు రాలేదు. ఆ లేఖలో చైనా తాను పాటిక శాసనాలు, నిబంధనలు, అనుసరించి భారతసిబ్బందికి న్యాయమయిన వసతులన్నీ చేస్తున్నట్లు తెలిపింది అయితే వారు తీరు మామూలు విధులు నిర్వర్తించడం సుసాధ్యమయ్యేట్లు చేయడానికి సుముఖత తెలుపలేదు."

భువనేశ్వర్ కు హాల్డేన్ మకాం మార్పు

భువనేశ్వర్, జూన్ 18: ప్రఖ్యాత శాస్త్రజ్ఞుడు, ప్రా. జె. బి. ఎస్. హాల్డేన్ భారత ప్రభుత్వ జెనిటిక్స్, బయోమెట్రీ యూనిట్ ప్రధానాచార్య పదవికి రాజీనామా యిచ్చిన తదనంతరం కలకత్తానుండి భువనేశ్వర్ కు మకాం మార్చివచ్చునని నేడిక్కడ తెలియవచ్చింది.

ఒరిస్సాలోవుండి పరిశోధనలు చేయదలిచినట్లు ప్రా. హాల్డేన్ కొన్నిసెలల క్రితం వెల్లడిచేశారని ఒరిస్సా ముఖ్యమంత్రి శ్రీ బిజయానంద్ పట్నాయక్ పి. టి. ఇ. విలేఖరికి నేడు వెల్లడిచేశారు.

రాష్ట్రప్రభుత్వం వారి పరిశోధనకు చేయగల సహాయమంతా చేస్తుందని వారి పనిలో అవసరమైన సౌకర్యాలు కలిగించుకొనవలసిందని ప్రా. హాల్డేన్ హామీ యివ్వబడిందని వారు తెల్పారు.

వచ్చేనెలనుండి భువనేశ్వర్ లో ప్రారంభింపబడనున్న ఒరిస్సా వ్యవసాయిక, సాంకేతిక విశ్వవిద్యాలయ సిబ్బందికి, పరిశోధకులకు ప్రా. హాల్డేన్ సహాయకారిగా వుంటారు.

నగరంలో గృహనిర్మాణ పథకాల అమలుకు కృషి

బీదవారికి పాకలనిర్మాణం; మండలి అధ్యక్షుని వివరణ

హైదరాబాద్, జూన్ 18: నెలకు రెండువేలరూపాయలకు మించి ఆదాయం లేనివారి బీదప్రజలకు సమూహ గృహనిర్మాణ మండలి ఆలోచిస్తున్నదని మండలి అధ్యక్షుడు శ్రీ ఎ. రాఘవరెడ్డి నేడు ప్రతికా విలేఖరులకు వెల్లడించారు.

ఈ క్రొత్త పాకలకు రు 600 లు నిర్మాణ వ్యయమవుతుందని, అయితే వందలాదిపాకలు నిర్మించడంతో ఖర్చు చాలావరకు తగ్గిపోతుందని ఆయన చెప్పారు.

క్రొత్తపాకలో ఒకగది, వంటగది, పాయఖానా వుంటాయి.

గృహనిర్మాణ మండలి 1960 జులై 1 వ తేదీన ఏర్పడిందని, ఈ రెండేళ్ళలోను ప్రయోజనాత్మకమయిన పనులేవో జరిగాయని, మొత్తం 9 మంది సభ్యులున్నారని, ఇంకా ముగ్గురికి అవకాశం వుందని శ్రీ రాఘవరెడ్డి వెల్లడించారు.

స్వల్పాదాయవర్గాల గృహనిర్మాణ పథకంక్రింద రు 5,45 లక్షలతో నగరంలోని వివిధ ప్రాంతాలలో గృహాల నిర్మాణానికి మండలి పూనుకుందని చెప్పారు.

యాకుత్పురాలోను, దోమలగుడాలోను మురికి పేటలలో నివశించే ప్రజలకు రు 0.80 లక్షలతో ఇళ్ల నిర్మాణం. మధ్యతరగతి ప్రజలకు వివిధ ప్రాంతాలలో రు 40 లక్షలతో ఇళ్లనిర్మాణం, పంజాగుట్టవద్ద ప్రభుత్వోద్యోగులకు రు 12 లక్షలతో కిరాయిఇళ్లనిర్మాణం మొదలయినవని ఈ మండలి చేపట్టిందని శ్రీ రాఘవరెడ్డి తెలిపారు.

స్వల్పదాయ గృహనిర్మాణ పథకంక్రింద సంవత్సరానికి రు 6 వేలకు తక్కువ ఆదాయంవున్నవారు గృహాల నిర్మాణానికి ఋణాలను పొందవచ్చునని, వాయిదాపద్ధతిమీద ఎవరికి వారే స్వయంగా గృహాలు నిర్మించుకోవచ్చునని శ్రీ రెడ్డి తెలియజేశారు.

గృహనిర్మాణ మండలి ఋణాల నిర్వర్తించలేదని, వాయిదాల పద్ధతి మీద అమ్మివేయడానికిగాను గృహాలను నిర్మిస్తోందని, మొదటి సంవత్సరం 141 ఇళ్లను నిర్మించిందని, ప్రణాళికాబద్ధంగా పథకాన్ని రూపొందించి, ఆ ప్రకారం సొమ్ము మంజూరయిందని శ్రీ రెడ్డి తెలియజేశారు.

మురికిపేటల నిర్మూలన పథకం కూడా కేంద్రప్రభుత్వంచే రూపొందింపబడిందని, ఈ పథకంప్రకారం నూటికి 25 వంతుల నిర్మాణ వ్యయాన్ని కేంద్రం సబ్సిడీక్రింద భరిస్తుందని తెలిపారు.

పరిణామిక గృహనిర్మాణ పథకాన్ని మండలి అమలుపరుస్తున్

మే నెల 11 వ తారీఖున హైదరాబాద్‌లో జిల్లా పరిషత్తు భవనానికి ముఖ్యమంత్రి శ్రీ ఎన్. సంజీవరెడ్డి శంకుస్థాపన చేశారు.

ఏలూరు మున్సిపల్ ఛైర్మన్ పై అవిశ్వాస తీర్మానం ఓటమి

ఒక్కటి తక్కువగా వచ్చిన ఫలితం

(స్వకీయ విలేఖరి)

ఏలూరు, జూన్ 18: ఏలూరు పురపాలక సంఘాధ్యక్షుడు శ్రీ ఎన్. సూర్యనారాయణ (కాం)పై ప్రతిపక్షం వారు తెచ్చిన అవిశ్వాస తీర్మానం, అనుకూలంగా కనీసం రావలసిన ఓట్లు రానందున వీగిపోయింది.

చట్టం ప్రకారం అవిశ్వాస తీర్మానం ఆమోదించ బడటానికి 20 ఓట్లు రావలసి వుండగా 19 ఓట్లే వచ్చాయి.

ఈ అవిశ్వాస తీర్మానాన్ని పరిశీలించి ఓటు చెయ్యడానికి ఏలూరు రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్ శ్రీ జి. వెంకటేశ్వరరావు నేటి ఉదయం మున్సిపల్ కౌన్సిల్ ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు.

ఈ సమావేశానికి హాజరు కావద్దని పురపాలక సంఘంలోని కాంగ్రెసు సభ్యులందరికీ జిల్లా కాంగ్రెస్ సంఘాధ్యక్షుని ద్వారా ప్రత్యేక కాంగ్రెస్ అధ్యక్షులు ఆదేశం పంపారని తెలిసింది.

సమావేశం ప్రారంభమవగానే, కౌన్సిలర్ శ్రీ కోలా రామచంద్రరావు తన అభ్యర్థనానికి రాజీనామా యిస్తూ తనకు పంపిన లేఖను పురపాలక సంఘాధ్యక్షుడు తనకు పంపారని రెవిన్యూ డివిజనల్ ఆఫీసరు చెప్పారు. అందుపై, సమావేశానికి హాజరైన శ్రీరామచంద్రరావు తాను ఎప్పుడూ అలాంటి లేఖను పంపివుండలేదని, ఆ లేఖలోని దస్తూరీ, పంక్తికము తనవికావని, అవిశ్వాసతీర్మానము కాగ్రహంతో చేసేందుకు చేసిన ఫోర్జరీ పనులు అని స్పష్టంగా తెలుస్తున్నదని అన్నారు. అప్పుడు సమావేశానికి అధ్యక్షత వహించిన అధికారి శ్రీ రామచంద్రరావునుండి అదే విధంగా వ్రాయించుకొని, కౌన్సిలరు శ్రీ రామచంద్రరావు సమావేశానికి హాజరై వుంటూ, రాజీనామా లేఖను ఖండిస్తున్నందున ఆయనకు నోటింగ్ హక్కును తొలగించ వీలులేదని ప్రకటించారు.

పురపాలక సంఘాధ్యక్షుడు శ్రీ ఎన్. సూర్యనారాయణ, తనకు రాజీనామా లేఖ అందినదని, దానిని తాను ఆమోదించానని జిల్లా మున్సిపాలిటీల చట్టంలోని 80 సెక్షన్ ప్రకారం శ్రీ రామచంద్రరావు రాజీనామా అమలులోకి వచ్చిందని గనుక సమావేశ కార్యక్రమాలలో పాల్గొనే విధ్యుక్తధర్మాన్ని పాల్గొన నివ్వరాదని ప్రకటనచేశారు.

ఆ తరువాత ప్రతిపక్ష నాయకుడు శ్రీ భోగరాజు బుచ్చిరామయ్య పురపాలక సంఘాధ్యక్షునిపై అవిశ్వాస తీర్మానాన్ని ప్రతిపాదించగా, మున్సిపల్ పార్టీ కూటి కార్యదర్శి శ్రీ కోమ్మూరి రామచంద్రరావు బలపరిచారు. నోటింగ్ అనంతరము, చట్టం ప్రకారం అవిశ్వాస తీర్మానం నెగ్గడానికి 20 ఓట్లు రావలసి వుండగా 19 ఓట్లే వచ్చినందున తీర్మానం వీగిపోయినదని ప్రిసైడింగ్ ఆఫీసరు ప్రకటించారు.

పురపాలక సంఘాధ్యక్షునిని ఆయన పార్టీ వారు పూలమాలలాలంకరించి పట్టణ వీధులనుండా ఊరేగింపుగా తీసుకు వెళ్లారు.

ఈ మున్సిపాలిటీకి కొత్తగా నియమితులైన కమీషనరు శ్రీ ప్రేమచంద్ నేడు పదవీ స్వీకారం చేశారు.

మద్రాస్ హోదాను పెంచటానికి వీల్లేదు

సిన్హా ప్రకటన

న్యూఢిల్లీ, జూన్ 18: 1961 జనాభా లెఖ్ఖల ననుసరించి జనాభా 20 లక్షల కంటె తక్కువగా వున్నందున 'ఎ' తరగతి నగరముగా చేయుటకు మద్రాసు అర్హతలేదని ఆర్థిక ఉపమంత్రి శ్రీమతి తారకేశ్వరీసిన్హా నేడు లోక్ సభలో చెప్పారు.

శ్రీ ఉమాపాండే ప్రశ్నకు సమాధానమిస్తూ కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు ఇచ్చే సమయంలో మద్రాసును 'ఎ' తరగతి నగరముగా పరిగణించాలని విన్న పములు అందాయి అయితే మద్రాస్ హోదా పెంచడానికి వీల్లేదని ప్రభుత్వము నిశ్చయించిందని శ్రీమతి సిన్హా చెప్పారు.

మరో ఆనుబంధ ప్రశ్నకు సమాధానముగా కార్పొరేషన్ హద్దులో నగర జనాభా 20 లక్షలలోపుగా వుందన్నారు.

ఇటీవల లెఖల ననుసరించి మద్రాస్ నగరం జనాభా 17,25,216 లని ఆర్థిక మంత్రి శ్రీ మొరార్జీ శ్రీ ఆనందకా సంబియార్‌కు చెప్పారు.

మహిళలకు తగిన వృత్తులు, కనీసవేతనాలు అవసరం

శ్రీమతి దుర్గాబాయ్ దేశముఖ్ వివరణ

సర్సపూర్‌లో హిందూ స్త్రీ పునర్వివాహ సహాయక సంఘం రజతోత్సవాలు

(స్వకీయ విలేఖరి)

సర్సాపూర్, జూన్ 16: స్థానిక హిందూ స్త్రీ పునర్వివాహ సహాయ సంఘం రజతోత్సవం నిన్న సాయంకాలం ఇక్కడ వైభవంగా జరిగింది. సుందరంగా అలంకరించిన వేదికలో అయిదువేలమందికి పైగా ఈ ఉత్సవంలో పాల్గొన్నారు. కేంద్ర సాంఘిక సంక్షేమ సంస్థ అధ్యక్షురాలు శ్రీమతి దుర్గాబాయ్ దేశముఖ్, ఈ సంఘ సహకులు, కార్యదర్శి అయిన శ్రీ ఎ. ఎస్. చౌటేవి వితంతు వివాహాలకోసం, స్త్రీ సంక్షేమం కోసం చేసిన కృషికిగాను అభినందించారు. ఇలాంటి సందర్భాలలో ఇలాంటివారిని విరివిగా పూజించాలని అన్నారు.

ధర్మాదాయ శాఖ మంత్రి శ్రీ టి. ఎస్. సదాలక్ష్మి ఈ ఉత్సవానికి అధ్యక్షత వహించారు. ముందుగా సేవికలు గౌరవవందనం చేశారు. రాష్ట్ర సంక్షేమ సంస్థ అధ్యక్షురాలు శ్రీ ఎ. లక్ష్మమ్మ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. శ్రీయుతులు పి. హెచ్. రెడ్డెప్ప, ధర్మేశ్, శిష్టా పిచ్చయ్య బహూకరించిన రజతోత్సవ భవనానికి శ్రీమతి దుర్గాబాయ్ దేశముఖ్ ప్రారంభోత్సవం చేసి, సరస్వతీ విగ్రహాన్ని ఆవిష్కరించారు. అధ్యక్షులు శ్రీ టి. వీరభద్రరావు, కార్యదర్శి శ్రీ ఎ. ఎస్. చౌటి చిత్రకళ - చేతివృత్తుల విభాగాన్ని చూపారు. శ్రీ వీరభద్రరావు శ్రీమతి దుర్గాబాయికి పద్మాసనపత్రం సమర్పించారు. పద్మావతి సంఘం అధ్యక్షులు శ్రీ కె. కృష్ణమూర్తి, మంత్రి శ్రీమతి సదాలక్ష్మికి స్వాగతపత్రం సమర్పించారు. శ్రీ ఎ.ఎస్. చౌటి ప్రసంగిస్తూ, శ్రీమతి దుర్గాబాయి దేశంలో మహిళా సంక్షేమానికి చేసినకృషిని ప్రశంసించి, ఆమెకు ఒక వీరపట్టాన్ని, సహాయ కార్యదర్శి శ్రీ వి. వి. విశ్వేశ్వరం కార్యదర్శి నివేదిక సమర్పిస్తూ, గత పదేళ్లుగా ఈ సంఘం వారు 600 వివాహాలు చేయించారని, 1950 నుంచి మహిళల విద్య, సంక్షేమ కార్యక్రమాలు కూడా కొనసాగిస్తున్నారని, రెండు లక్షల కిమ్మత్తుచేసే భవనాలను ప్రాథమికశాలికా మాధ్యమిక పాఠశాల, మహిళల శిక్షణ పాఠశాల, కమలా నెహ్రూ విద్యాలయం, కమారి హాస్టలు, బాలానందం, వర్సింగ్ హోం వంటి వానికోసం నిర్మించారని చెప్పారు. సూపరింటెండెంటు శ్రీమతి కె. అన్నపూర్ణాదేవి, శ్రీయుతులు చింతామణి దేశముఖ్, వి. వి. గిరి, బూర్గుల రామకృష్ణరావు, కుమారి పద్మజ నాయుడు ప్రభృతులనుంచి వచ్చిన సందేశాలను చదివి వినిపించారు.

మంత్రి శ్రీమతి సదాలక్ష్మి ప్రసంగిస్తూ, మహిళలకు సమాజంలో సమాన ప్రతిపత్తిని ఇవ్వాలని, అన్నిరంగాలలోను పురుషులతో సమానంగా గౌరవించాలని కోరారు.

శ్రీమతి దుర్గాబాయ్ దేశముఖ్ కేంద్ర సాంఘిక సంక్షేమ సంస్థ కృషి వివరిస్తూ దేశంలో 10,000 స్వచ్ఛంద సంస్థలు కృషి చేస్తున్నవని, తృతీయ ప్రణాళికలో సంక్షేమ కార్యక్రమాలకుగాను 83 కోట్ల రూపాయలు ప్రత్యేకించారని అంటూ ఇప్పటివిధానం కార్యక్రమాల విస్తరణకాక, అమలుజరుపుతున్న వానిని పటిష్టం చేయడంగా వుందన్నారు. ఇప్పటి పరిస్థితిలోబట్టి సాంఘిక - ఆర్థికపథకాల అవసరం హెచ్చుగా వుందని, మహిళలకు నూటికి 82 మంది పని-వేతనం కోరుతున్నారని, వీరి పనులను దేశం ఎదుర్కొనవలసి, అది సరుగ తిరగమోడ బాధ్యతని అని చెప్పారు. కనీస వేతనాలతో అందరికీ పనులు చూపవచ్చునని, అందుకు ప్రభుత్వం అయిదుకోట్లు ప్రత్యేకించిందని వీనికి సంబంధించిన పథకాలను కనుగొనాలని అన్నారు. రక్షణ రక్షణ పరిశ్రమలను ప్రోత్సహించి, వానిలో మహిళలకు పని చూపాలన్నారు. కొలీనా 10,000 మంది గ్రామీణమహిళలకు పనులు చూపే పథకాలలని కూడా అన్నారు. ఒకరకం శిక్షణపొందినతరువాత, దానిని వినియోగంచేసే పథకాలులేని కారణాలనిరుద్యోగం విపరీతంగా పెరుగుతున్నదని వివరించారు.

శ్రీమతి వి. లక్ష్మీకాంతం, శ్రీమతి పరోజినీ వరదప్పన్ కూడా ప్రసంగించారు. శ్రీమతి వి. పరోజిని అభివందనాలు తెలియచేసింది. సంఘమహిళలు సాంస్కృతిక ప్రదర్శనం, ఇచ్చారు. విందు అనంతరం సభ ముగిసింది.

రైలు ప్రమాదాల విచారణకు ప్రత్యేక సంఘాలు అనవసరం

లోగడ నియమించిన కుంజ్రూ సంఘ సిఫార్సులకు ఎదురుచూస్తున్నట్లు రైల్వేమంత్రి జవాబు

న్యూఢిల్లీ, జూన్ 18: రైలు ప్రమాదాల దర్యాప్తుకు నియమించిన కుంజ్రూ సంఘ విచారణాంశాలు బాగా విస్తరించి వున్నందువల్ల, ఇటీవల జరిగిన రైలు ప్రమాదాలపై ప్రత్యేక విచారణా సంఘాలను నియమించడం సమంజసం కాదని కేంద్ర రైల్వేలమంత్రి సర్దార్ స్వరణ్ సింగ్ నేడు లోక్ సభలో చెప్పడించారు.

ఇటీవలి రైలు ప్రమాదాలపై శ్రీ నాథ్‌పాయ్ (ప్ర. సో.) ప్రారంభించిన చర్చలో మాట్లాడుతూ కుంజ్రూ సంఘం రైలు ప్రమాదాల కారణాలను చాలా లోతుగా పరిశీలించగలదని, పట్టాలు, ఇంజన్లు పనిచేస్తున్న తీరును, సిబ్బంది విధ నిర్వహణను కూడా విచారించగలదని శ్రీ స్వరణ్ సింగ్ చెప్పారు.

కుంజ్రూ సంఘ నివేదికకోసం ఎదురుచూస్తున్నామని, వారు సూచించే నివారణ చర్యలు ప్రమాదాలు తగ్గించడానికి బాగా తోడ్పడగలవని ఆశిస్తున్నామని అన్నారు.

కుంజ్రూ సంఘం ఒక ప్రశ్నావళిని తయారుచేసిందని, గత అయిదేళ్ళలో జరిగిన పెద్ద రైలుప్రమాదాలను విచారించగలదని చెప్పారు. హాబ్లీ వద్ద జరిగిన పూనా - బెంగుళూరు రైలుప్రమాదం కుట్రమూలంగా జరిగినట్లు రైల్వే భద్రతా అదనపు కమీషనరీ నివేదికలో వెల్లడియైందని శ్రీ స్వరణ్ సింగ్ చెప్పారు.

దర్యాప్తు జరిపించే విషయంలో ఏదో ఒక విధానాన్ని అనుసరించాలని ప్రభుత్వం భావించడంలేదని, న్యాయవిచారణ సరిగా లేక నిపుణులసహాయంతో విచారణజరగాలా అనే ప్రశ్నను ప్రమాదాన్నిబట్టి తేల్చుకోవలసి వుంటుందని, కాని కొన్ని సందర్భాలలో న్యాయవిచారణకూడా అవసరమవుతుందని మంత్రి తెలియజేశారు.

1955-56 తరువాత రైలుప్రమాదాలు తగ్గుముఖంపట్టాయని అన్నారు.

రైల్వే సిబ్బందిని ఎక్కువసేపు పనిచేసేటట్లు చెస్తున్నారనే విమర్శను ఖండిస్తూ, పనిచేసే కాలానికి సంబంధించినతీరుకు రాష్ట్రపతి అవార్డుసిఫార్సులను అమలుచేస్తున్నామని మంత్రి వెల్లడించారు.

శ్రీ నాథ్‌పాయ్ చర్చను ప్రారంభిస్తూ ఇటీవల రైలు ప్రమాదాలపట్ల తీవ్రాందోళన వ్యక్తపరిచారు. గత రెండు మూడు నెలల్లోను 22 ప్రమాదాలు సంభవించాయని, 74 మంది ప్రయాణీకులు మరణించారని, వందలాదిమందికి గాయాలు తగిలాయని, ఆస్తినష్టంకూడా బాగా సంభవించిందని తెలిపారు. గత సంవత్సరాలలో జరిగిన ఈ విధి కూడా ఈ ప్రమాదాలు పునరావృతి అయినవని చెప్పారు.

ప్రొ. హాల్డేన్ ఆరోపణలు

న్యాయసమ్మతంగా లేవని మంత్రి శ్రీ కబీర్ ఖండన

న్యూఢిల్లీ, జూన్ 5, 18: ప్రముఖ శాస్త్రజ్ఞుడు ప్రొ. జె. బి. ఎస్. హాల్డేన్ చేసిన వివిధ ఆరోపణలు న్యాయ సమ్మతంగా లేవట్టు వారి ప్రకటనలో గల అవకతవకలే స్పష్టం చేస్తున్నాయని నేడు లోక్ సభలో శాస్త్రపరిశోధన, సాంస్కృతిక వ్యవహారాలమంత్రి శ్రీ హుమయూన్ కబీర్ చెప్పారు.

వారు జెనిటిక్స్, బయోమెట్రీ యూనిట్ హెడ్‌గా నియమింపబడినట్లు తాను చేసిన ప్రకటనను ప్రొ. హాల్డేన్ ఖండించలేదని అందువల్ల అవి నిరాధారమైన ఆరోపణలని వారే అంగీకరించినట్లు స్పష్టమవుతున్నదని శ్రీ కబీర్ వివరించారు.

వారు కోరుకున్న ఇంటికి మరమ్మత్తులు పూర్తి చేసేంతవరకు వేరే అదే ఇంటిలో ప్రయోగాలు పరుపవలసిందని ప్రభుత్వం కోరిందని కాని వారా ప్రతిపాదనను తిరస్కరించారని మంత్రి తెల్పారు.

మూడు నెలలలోగా ఆ ఇంటిని బాగు చేయగలమని అధికారులు తెల్పారని ప్రొ. హాల్డేన్ అంతవరకు ఓర్పు వహించి వుండకపోవటం సబబుగా లేదని వారు చెప్పారు.

100% నీరు చొరని
టార్పాలిను లు
కాన్‌వాస్ & కవర్లు
చిల్లరగాను, లోకుగాను
వివరములకు:
Gangji Damji & Co,
TALPATRIWALA,
34/36, D'souza Street,
BOMBAY-3.
ఉత్తరాలు ఇంగ్లీషులో వ్రాయండి.



పార్లేవారి
గ్లూకో బిస్కట్లు

* రుచిమైనవి, పుష్టికరమైనవి, శక్తిదాయకమైనవి
* సహజముగా పండిన గోధుమ, శుద్ధ డాల్డా, పోషకమైన పాలనుండి తయారు చేయబడినవి
* అప్పుడే పొయ్యినుంచి తీసినట్లు కరకరలాడే నిమిత్తం గాలి దొరకుండా ప్యాక్ చేయబడినవి
* భారతదేశమందు ఇట్టిరకపు ఒక్క పేరుగల్గిన ఏ బిస్కట్లకంటె అత్యధికంగా అమ్మకమగుచున్నవి

PP. 677 - TEL EVEREST



న్యూ పరాక్ (పరాక్), అహమ్మదాబాద్. న్యూ పరాక్, వడియాడ్. స్టాండర్డ్, బొంబాయి. స్టాండర్డ్ (న్యూ చైనా), బొంబాయి. స్టాండర్డ్, దివాస్. నమూన్, బొంబాయి. నమూన్ (న్యూ యూనియన్), బొంబాయి. మారత కాటన్, మారత్. మఫతలాల్ మైన్, నవసారి. గగల్‌భాయ్ జూట్, కలకత్తా. ఇండియన్ డైస్టన్, బొంబాయి.

ఈ నెల 15 వ తేదీన లేబర్ కమీషనర్ కార్యాలయం (హైదరాబాద్)లో లేబర్ ఆఫీసర్ల సమావేశానికి కార్మిక శాఖ మంత్రి శ్రీ వి. వి. గిరి హాజరై ప్రారంభోత్సవం చేసినప్పటి చిత్రం.

Printed and Published for Nageswara Rao Estates (Pr.vate) Ltd., by S. Radhakrishna, at The Andhra Patrika Press, 6 & 7 Thambu Chetty Street, Madras-1. Editor S. Sambhu Prasad. Phone: Madras: 22244 & 21747 Hyderabad 5703.